ESTD : 1999
# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
స్టేట్ విజన్
STATE VISION
శనివారం 21-03-2026 పేజీలు : 16

# ఈద్గా వద్ద డాగ్ స్కాడ్‌తో పోలీసుల తనిఖీలు

- రంజాన్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి.
- మండల ప్రజలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎస్సై పోచయ్య.



అందోల్ /మెదక్ మార్చ్ 20(విజన్ ఆంధ్ర ): రేగోడ్ మండల కేంద్రంలో రంజాన్ పండుగ నేపథ్యంలో భద్రతా చర్యల్లో భాగంగా శుక్రవారం రేగోడ్ ఎస్సై పోచయ్య ఆధ్వర్యంలో ఈద్గా వద్ద పోలీసులు డాగ్ స్కాడ్ తో తనిఖీలు నిర్వహించారు. ఈద్గా పరిసరాలు, మసీదులు,జనసంచారం ఎక్కువగా ఉండే ప్రదేశాలలో డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ బృందాలతో విస్తృత తనిఖీలు చేపట్టారు.రాబోయే రంజాన్ పండుగ నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణకు, అనుమానాస్పద వస్తువుల కోసం ఈ తనిఖీలు నిర్వహిస్తున్నామని ఎస్సై పోచయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రజలకు రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలిపారు.ప్రజలు రంజాన్ పండుగను శాంతియుతంగా, ఆనందంగా జరుపుకోవాలని అన్నారు.

# 9 గంజాయి మొక్కలు స్వాధీనం

- ముగ్గురి పై భీంపూర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు
- ఇద్దరు నిందితులు అరెస్ట్, ఒకరు పరారి
- 13 గ్రాముల ఎండు గంజాయి, 9 గంజాయి మొక్కలు స్వాధీనం.
- గంజాయి సేవిస్తూన్న వ్యక్తి, మరియు ఇద్దరు గంజాయి పండిస్తున్న వ్యక్తుల పై కేసు.
- విక్రేతల నుంచి, కొనుగోలుదారుల వరకు అందరిపై చర్యలు
- వివరాలను వెల్లడించిన జైనథ్ సిఐ జి శ్రావణ్


ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 20 ,( విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా జైనథ్ సర్కిల్ పరిధిలో మాదక ద్రవ్యాలపై, గంజాయి వినియోగం, విక్రయాలు మరియు సాగుపై పోలీసులు పటిష్టమైన చర్యలు చేపట్టినట్లు సి.ఐ జి. శ్రావణ్ తెలిపారు.

గంజాయి పై విశ్వసనీయ సమాచారం మేరకు భీంపూర్ పోలీస్ సిబ్బంది బేలసరి రాంపూర్ గ్రామంలో తనిఖీలు నిర్వహించగా, ఈ సందర్భంగా కమ్యూనిటీ భవనం వద్ద నిందితుడు గంజాయి సేవిస్తున్న దైవాజ్ఞ రాజ్‌కుమార్ ను అదుపులోకి తీసుకోగా, అతని వద్ద 13 గ్రాముల ఎండు గంజాయి లభ్యమైంది. విచారణలో దైవాజ్ఞ రాజ్‌కుమార్ తెలిపినదేమనగా --- తనకు గంజాయి తాగే అలవాటు



10 పేజీలో...

# రాష్ట్ర బడ్జెట్‌లో సంక్షేమానికి పెద్దపీట..



- సామాన్యులకు వరం ఈ బడ్జెట్

బడ్జెట్‌పై హర్షం వ్యక్తం చేసిన ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షులు డాక్టర్ నరేష్ జాదవ్

10 పేజీలో...

# విద్యార్థుల తో కలసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



17 పేజీలో...

# గాజులరామారంలో ఫుట్‌పాత్ ఆక్రమణలపై కఠిన చర్యలు

- దుకాణదారులకు చివరి హెచ్చరిక
- ఖాళీ చేయకపోతే వస్తువుల స్వాధీనం, ట్రాఫిక్ పోలీసులతో కలసి చర్యలు



11 పేజీలో...

# ఏజెన్సీలో 'తైల' విప్లవం :



- పల్లెల్లో పామాయిల్ సాగు వైపు గిరిపుత్రుల అడుగులు
- ఏజెన్సీ అటవీ గ్రామాల్లో అరుదైన సాగు
- అంతర పంటలతో రైతులకు అధిక దిగుబడి

5 పేజీలో...

# చలో ఇందిరా పార్క్ కు సిపిఐ పిలుపు

- గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు ఇవ్వాలంటూ 24న మహా ధర్నా
- జిల్లా కార్యదర్శి ఉమా మహేష్

2 పేజీలో...

# చలో ఇందిరా పార్క్‌కు సిపిఐ పిలుపు

**- గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు ఇవ్వాలంటూ 24న మహా ధర్నా**

**- జిల్లా కార్యదర్శి ఉమా మహేష్**

కుత్బుల్లాపూర్, మార్చి 20 (విజన్ ఆంధ్ర): పేదల గృహ హక్కుల కోసం సిపిఐ పార్టీ భారీ ఉద్యమానికి సిద్ధమవుతోంది. గుడిసెలు వేసుకుని సంవత్సరాలుగా నివసిస్తున్న నిరుపేదలకు భూమి పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 24న ఇందిరా పార్క్ వద్ద "చలో ఇందిరా పార్క్" పేరుతో మహా ధర్నా నిర్వహించనున్నట్లు సిపిఐ మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదలు నివసిస్తున్న గుడిసెలను ప్రభుత్వం గుర్తించి, వారికి శాశ్వత హక్కులు కల్పించాల్సిన బాధ్యత ఉందన్నారు. గృహం ప్రతి పౌరుడి మౌలిక హక్కు అయినప్పటికీ, ఇప్పటికీ వేలాది మంది పేదలు ఇళ్లులేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్య పరిష్కారం కోసం నిర్వహిస్తున్న మహా ధర్నాకు ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు.

# నాలుగు లేబర్ కోడ్ లను సింగరేణిలో రద్దు చేయాలి

**- సింగరేణి బొగ్గు గనులను సింగరేణి కే వేలం లేకుండా కేటాయించాలి**

**- కాంట్రాక్ట్ కార్మికులకు జెబిసిసిఐ నిర్ణయించిన ఐ పవర్ వేతనాలు చెల్లించాలని ఏ ఐ ఎఫ్ టి యు డిమాండ్**



నస్పూర్, మార్చి 20 (విజన్ ఆంధ్ర) : 130 ఏళ్ల గొప్ప చరిత్ర కలిగిన సింగరేణిలో అపారమైన బొగ్గు నిల్వలు ఉన్నాయని సింగరేణి సంస్థకు బొగ్గు ఉత్పత్తి చేయగలిగిన శక్తి సామర్థ్యాలు సాంకేతిక పరిజ్ఞానం ఉందని అందువల్ల బొగ్గు గనులను అమ్మకానికి పెట్టడం మానుకొని, సింగరేణి బొగ్గు గనులను సింగరేణి సంస్థకే వేలం లేకుండా అప్పగించాలని సింగరేణిలో పనిచేస్తున్న 30 వేలమంది కాంట్రాక్ట్ కార్మికులకు జేబీసీసీఐ నిర్ణయించిన హై పవర్ వేతనాలు అమలు చేయించాలని కాంట్రాక్ట్ కార్మికులకు పర్మినెంట్ చేయాలని దేశవ్యాప్తంగా 29 కార్మిక చట్టాలను రద్దుచేసి కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కార్మిక వ్యతిరేక కార్పొరేట్ సంస్థల అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్ లను సింగరేణిలో అమలు చేయవద్దని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. అంజయ్య, కార్యదర్శి ఎం. పోచమల్లు ఉమ్మడిగా సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేయడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాలలో కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను మా తెలంగాణ రాష్ట్రంలోని సింగరేణిలో అమలు చేయవద్దని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపివాలని నాలుగు లేబర్ కోడులను సింగరేణిలో అపరిష్కృతంగా ఉన్న కార్మిక సమస్యలు పరిష్కారమయేంతవరకు సంఘటిత, అసంఘటిత కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాలని ఐక్య ఉద్యమాల ద్వారానే సంఘటిత, అసంఘటిత కార్మిక సమస్యలు పరిష్కరించబడతాయని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.

# మీర్జాపూర్ గ్రామంలో ముస్లిం కుటుంబాలకు రేవంతన్న రంజాన్ తోఫా



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 20 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలోని మీర్జాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో స్థానిక ముస్లిం సోదరుల కుటుంబాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో రంజాన్ పండుగ సందర్భంగా అందించే రేవంతన్న రంజాన్ తోఫా బట్టలను మీర్జాపూర్ సర్పంచ్ వేల్పుల సంపత్ ముస్లిం సోదరులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వేల్పుల సంపత్ మాట్లాడుతూ రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం రంజాన్ తోఫా అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ముస్లిం కుటుంబంలో సుఖ సంతోషాలతో పండుగ జరుపుకోవాలని అన్నారు. రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మరియు గ్రామంలో ప్రతి ఒక్కరు స్వచ్ఛత పాటించాలని గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం కుటుంబాలు ఎండీ ఇసిమియా, ఎండీ అజార్, ఎండీ తాజ్, ఎండీ ఖలీల్, పాలక వర్గం సభ్యులు పి రాజు, బి తిరుపతి, పి శ్రీశైలం, గ్రామ ప్రజలు, ఎండీ వాజీరా, జి కొమురెల్లి, ఎస్ వెంకటయ్య, టి మహేందర్. తదితరులు పాల్గొన్నారు,

## ఐజ జామియా మజీద్ లో నమాజ్ కు హాజరైన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్

అలంపూర్ మార్చి 20 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలోని జామియా మజీద్ లో జరిగిన నమాజ్ లో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొన్నారు. రంజాన్ మాసం చివరి శుక్రవారం కావడంతో కలెక్టర్ నమాజ్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ను మజీద్ కమిటీ సభ్యులు, మత పెద్దలు సత్కరించారు.



# పేదల గొంతుకగా నిలిచిన ఈటల రాజేందర్‌కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు

**ఉద్యమ కాలం నుంచి పార్లమెంట్ వరకు అలుపెరగని పోరాటం -- మరిన్ని విజయాలు సాధించాలని నేతల ఆకాంక్ష**



కుత్బుల్లాపూర్, మార్చి 20 (విజన్ ఆంధ్ర); మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి ఈటల రాజేందర్ జన్మదినం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. నిబద్ధత గల నాయకుడిగా, పేదల గొంతుకగా గుర్తింపు పొందిన ఈటల రాజేందర్ సేవలను రాజకీయ నాయకులు, కార్యకర్తలు కొనియాడుతున్నారు. ఉద్యమ కాలం నుంచి ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తూ వస్తున్న ఈటల రాజేందర్, ప్రస్తుతం మల్కాజ్‌గిరి ప్రజల ఆశీస్సులతో పార్లమెంట్‌లో ప్రజల సమస్యలను బలంగా వినిపిస్తున్నారు. ఆయన సేవా తపన, నిరాడంబర జీవనం ప్రజల్లో విశేష ఆదరణ పొందుతున్నాయి. ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ భారతీయ జనతా పార్టీ మున్సిపల్ కో-కన్వీనర్ రావుల శేషగిరి (గాజులరామారం మాజీ కార్పొరేటర్) మాట్లాడుతూ, ఈటల రాజేందర్ మరిన్ని విజయాలు సాధించి ప్రజలకు ఇంకా మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ప్రజల పక్షాన ఎల్లప్పుడూ నిలిచే నాయకుడిగా ఆయన మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈటల రాజేందర్ జన్మదినం సందర్భంగా పార్టీ శ్రేణులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఆయనకు తమ అభినందనలు తెలియజేస్తున్నారు.

# డయాలసిస్ రోగులకు ఇబ్బందులు లేకుండా చూడాలి: అత్తెల్లి అనంత్ రెడ్డి

చేవెళ్ల,మార్చి 20 (విజన్ ఆంధ్ర): డయాలసిస్ చేయించుకునే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని బిజెపి చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తెల్లి అనంతరెడ్డి అన్నారు. శుక్రవారం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలోని డయాలసిస్ కేంద్రాన్ని సందర్శించిన ఆయన సిబ్బందితో మాట్లాడారు. రోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్న అనంతరెడ్డి, ప్రస్తుతం ఉన్న డయాలసిస్ కేంద్రాన్ని పక్కనే ఉన్న పాలియేటివ్ కేంద్రంలోకి మార్చాలని సూచించారు. ఈ విషయాన్ని ఇప్పటికే కలెక్టర్‌తో పాటు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు వైద్యులు తెలిపారు. అధికారుల ఆమోదం వచ్చిన వెంటనే కేంద్రాన్ని మారుస్తామని పేర్కొన్నారు. అంతవరకు రోగులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అనంత్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మధుకర్ రెడ్డి, గాజుల గూడెం శ్రీనివాస్ రెడ్డి, జయసింహ రెడ్డి, బండారి చందు, పీసరి శ్రీకాంత్ రెడ్డి, అనిల్ పాల్గొన్నారు.

# ఈటల రాజేందర్‌కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు

**స్వగృహంలో కలసి అభినందనలు తెలిపిన మేడ్చల్ అర్బన్ జిల్లా నాయకులు**

పేట్ బషీరాబాద్, మార్చి 20 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ని వారి స్వగృహంలో మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డివిజన్‌కు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న ఈటల రాజేందర్ సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. ఆయన నాయకత్వం రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యేక స్థానం



సంపాదించిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఈటల రాజేందర్ కి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. కార్యక్రమం ఆప్యాయ వాతావరణంలో సాగింది.



## మల్కాపూర్‌లో దాతల ఉదారత – దేవాలయానికి భూమి విరాళం

చేవెళ్ల,మార్చి 20 (విజన్ ఆంధ్ర): దేవాలయ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు చేయాలని గ్రామ పెద్దలు పేర్కొంటూ, మల్కాపూర్ వార్డులో హనుమాన్ దేవాలయానికి దాతలు భూమి విరాళంగా అందించడం ప్రశంసనీయమని అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని మల్కాపూర్‌లో హనుమాన్ దేవాలయం సమీపంలోని తమ సొంత స్థలాన్ని బక్కారెడ్డి మాణిక్య రెడ్డి 100 గజాలు, శేరిపాల నర్సింహారెడ్డి 30 గజాలు, శేరి అడవి రెడ్డి నరసింహారెడ్డి 30 గజాలు, శేరి ఎడ్డి సత్తి రెడ్డి 30 గజాలు చొప్పున మొత్తం 190 గజాల భూమిని దేవాలయానికి సమర్పించారు. ఈ విరాళం ద్వారా ఆలయ విస్తరణ, భక్తులకు సౌకర్యాల కల్పనకు మార్గం సుగమమవుతుందని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు. దాతల ఈ ఉదారతతో గ్రామంలో సేవా స్ఫూర్తి పెరుగుతుందని, మరిన్ని సేవా కార్యక్రమాలకు ప్రేరణ కలుగుతుందని స్థానికులు తెలిపారు. ఈ సందర్భంగా మల్కాపూర్ గ్రామ ప్రజల తరఫున హనుమాన్ దేవాలయ కమిటీ సభ్యులు దాతలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని కోరారు.

## రైతు భరోసా కు దరఖాస్తుల ఆహ్వానం

### - మండల వ్యవసాయ అధికారి శ్రీధర్

చిలుకూరు మార్చి 20 :( విజన్ ఆంధ్ర ) చిలుకూరు మండలంలోని ఫిబ్రవరి 28 తారీకు2026 నుండి కొత్తగా పట్టాదారు పాసు పుస్తకం పొంది ఉండి ఇంకా రైతు భరోసా కు దరఖాస్తు చేసుకోని రైతులందరూ ఈనెల అనగా మార్చి 25 తారీకు లోపు రైతు భరోసా కు దరఖాస్తు చేసుకోవచ్చని మండల వ్యవసాయ అధికారి శ్రీధర్ పత్రికా ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి కావాల్సిన పత్రాలు పట్టాదారు పాసుపుస్తకం, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ ఐఎఫ్ఎస్సి కోడ్ స్పష్టంగా కనిపించేలా, ఆధార్ కార్డు, పైన తెలిపిన డాక్యుమెంట్ల జిరాక్స్ లు దరఖాస్తు ఫారంకు జత చేసి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

లినోట్: గతంలో రైతు భరోసా పొందుతున్న వారు తిరిగి దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదుli

## మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు : నల్లమోతు సిద్దార్థ..

మిర్యాలగూడ, మార్చి 20 ( విజన్ ఆంధ్ర) రంజాన్ పండుగ సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గంలోని ముస్లిం సోదరసోదరీమణులకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్దార్థ శుభాకాంక్షలు తెలిపారు. నెలరోజుల పాటు ఉపవాస దీక్షలతో రంజాన్ మాసం శాంతి, ప్రేమ, దయ, సౌభ్రాతృత్వ గుణాలను పంచుతుందని, తెలంగాణలో గంగా జమునా తహజీబ్ కు రంజాన్ పండుగ ప్రతీక అని నల్లమోతు సిద్దార్థ తెలిపారు. మైనారిటీల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలు ముస్లింల జీవితాల్లో వెలుగులు నింపాయని, అవన్నీ ప్రస్తుతం గుణాత్మక ఫలితాలనిస్తున్నాయని అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలంతా భక్తి, శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో ఇంటిల్లిపాది రంజాన్ పండుగను జరుపుకోవాలని నల్లమోతు సిద్దార్థ ఆకాంక్షించారు.



కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ సర్కార్ మైనారిటీల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ సర్కార్ హయాంలో అమలైన ప్రజా సంక్షేమ పథకాలు యావత్ దేశానికే దిక్సూచిగా మారాయని నల్లమోతు సిద్దార్థ తెలిపారు.

# హైటెక్ మొక్కజొన్న నకిలీ విత్తనాలే...

### -రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

### -పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామంటున్న రైతులు

వాజేడు,మార్చి20(విజన్ ఆంధ్ర): హైటెక్ మొక్కజొన్న కంపెనీ ఆర్గనైజర్లు రైతులకు పెట్టుబడి ఆశ చూపి నకిలీ విత్తనాలు ఇచ్చి మోసం చేశారని తెలంగాణ రైతు సంఘం వాజేడు మండల కార్యదర్శి గౌరారపు చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం ధర్మవరం మొక్కజొన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. “విజన్ ఆంధ్ర” పత్రికలో హైటెక్ మోసం అంటూ వస్తున్న కథనాలను చదివి మొక్కజొన్న పంటలను రైతులతో కలిసి పరిశీలించామన్నారు. హైటెక్ మొక్కజొన్న విత్తనాలు 95% గింజ పోసుకోలేదని తెలిపారు. హైటెక్ కంపెనీ ఎకరానికి మూడు నుండి నాలుగు టన్నులు వస్తుందని ఆశ చూపి రైతులతో సాగు చేయించారన్నారు. కనీసం టన్ను రావడమే కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. నకిలీ విత్తనాలను రైతులకు ఇచ్చి మోసం చేయడం మంచి పద్ధతి కాదన్నారు. మొక్కజొన్న విత్తనం నాటిన దగ్గర నుండి కంకి ఇరిసే వరకు కూడా అదే హైటెక్ కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్లు చెప్పిన విధంగానే సాగు చేసామన్నారు. రైతులు తమ కష్టమంతా వృధా అవుతుందని బతకడం కష్టంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. హైటెక్ మొక్కజొన్న మోసాలను పాలకులు, అధికారులు నిరోధించాలని రైతులంటున్నారు. నకిలీ విత్తనాలు ఇచ్చిన బహుళజాతి



హైటెక్ కంపెనీ ఆర్గనైజర్లపై తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. మొక్కజొన్న రైతులకు నష్టం జరిగితే కనీసం వ్యవసాయ శాఖ అధికారులు విచారణ కూడా చేయట్లేదని వాపోయారు. హైటెక్ మొక్కజొన్న వేసిన రైతులందరికీ తగిన నష్టపరిహారం చెల్లించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు తన్నూరి రఘుబాబు, కుమ్మరి రవి, బుల్లె బతకయ్య, బొగట మునేష్, కుమ్మరి రామ్ కుమార్, తోట నాగేశ్వరరావు, గగ్గూరి నవీన్, బొగాట సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు

# సీతారాముల కళ్యాణానికి ప్రత్యేక రైళ్ళను నడపాలి

### సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్ రెడ్డి

కారేపల్లి,మార్చి 20(విజన్ ఆంధ్ర,) : దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలంలో ఈనెల 27వ తేదీన జరగనున్న శ్రీరామనవమి వేడుకలకు భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక రైళ్ళను నడపాలనీ సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్ రెడ్డి తెలిపారు.ప్రతిఏటా శ్రీరామనవమి రోజున భద్రాద్రి సీతారాములవారి కళ్యాణం భద్రాచలంలో అంగరంగ వైభవంగా జరుగుతుంది.ఈ కళ్యాణ మహోత్సవానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి పట్టు వస్త్రాలు సమర్పించడం కూడా ఆనవాయితీగా వస్తుంది.అంతే కాకుండా సీతారామ కళ్యాణం జరిగిన మరుసటి రోజు శ్రీరామచంద్రుడికి కన్నుల పండుగగా పట్టాభిషేక మహోత్సవం జరుగుతుండగా ఈ పట్టాభిషేకానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ కూడా హాజరవుతారు. ఇంతటి ఘన చరిత్ర కలిగిన ఈ సీతారామ కళ్యాణం,శ్రీరామచంద్రుని పట్టాభిషేక మహోత్సవాలకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి లక్షలాదిమంది భక్తులు తరలివస్తుంటారన్నారు.భద్రాచలం పట్టణానికి సమీపంలో కొత్తగూడెం కేంద్రంగా భద్రాచలం రోడ్డు రైల్వే స్టేషన్ ఉండగా ఈ స్టేషన్ వరకు రైళ్లను నడిపితే భక్తులకు ఎంతో ఉపయోగపడడంతో ఈ మహోత్సవాలకు ప్రత్యేకంగా రైళ్ళను నడపాల్సిన రైల్వే శాఖ స్పందించకపోవడం శోచనీయం.దీనితో ఈ వేడుకలకు హాజరయ్యే లక్షలాదిమంది భక్తులు రోడ్డు మార్గం గుండానే భద్రాచలం చేరుకోవాల్సి వస్తుందన్నారు.ఈ సంవత్సరం అయినా రైల్వే అధికారులు,ప్రజాప్రతినిధులు స్పందించి భద్రాచలంలో ఈనెల



27వ తేదీన జరిగే శ్రీరామనవమి,28వ తేదీన జరిగే శ్రీరామచంద్రుని పట్టాభిషేక వేడుకలకు ప్రత్యేక రైళ్ళను నడపాలని భక్తులు కోరుతున్నారు.సికింద్రాబాద్–భద్రాచలం రోడ్ విశాఖపట్నం–భద్రాచలం రోడ్డు తిరుపతి–భద్రాచలం రోడ్డు బల్లార్షా–భద్రాచలం రోడ్డు మధ్య వయా డోర్నకల్ జంక్షన్ కారేపల్లి జంక్షన్ ల మీదుగా ఈ వారం రోజులపాటు ప్రత్యేక రైళ్ళను నడిపితే భక్తులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందనీ ఆయన అన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్‌లో అంకెల గారడి

### ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

తుంగతుర్తి మార్చి 20( విజన్ ఆంధ్ర) రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్ ప్రజలను మరోసారి మోసం చేసే విధంగా ఉందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య విమర్శించారు. రెండున్నర సంవత్సరాలుగా పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం మూడోసారి ప్రవేశపెట్టిన బడ్జెట్ కూడా అంకెల గారడిగానే మిగిలిపోయిందన్నారు.వృద్ధులు, మహిళలు, వికలాంగులు, నిరుద్యోగ యువత ఎంతో ఆశగా ఎదురు చూసిన ఈ బడ్జెట్‌లో వారికి ఎలాంటి ఊరటనిచ్చే అంశాలు కనిపించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని ప్రజలకు హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, గత ఏడాది బడ్జెట్‌తో పోలిస్తే ఈసారి వాటికి రూ.6 వేల కోట్లు తక్కువ కేటాయించడం ప్రజలను మోసం చేయడమేనని మండిపడ్డారు.మొత్తం బడ్జెట్ పరిమాణాన్ని గత బడ్జెట్ కంటే రూ.20 వేల కోట్ల మేర పెంచినా, ఆరు గ్యారంటీలకు మాత్రం తగ్గించి నిధులు కేటాయించడం వెనుక అసలు ఉద్దేశం ఏమిటని ప్రశ్నించారు. రానున్న రోజుల్లో ఈ పథకాలపై మరిన్ని కోతలు విధించే ప్రయత్నం జరుగుతుందేమోనన్న అనుమానాన్ని వ్యక్తం చేశారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రాజీవ్ యువశక్తి వంటి పథకాలను అమలు చేస్తామని చెప్పిన హామీలు కూడా నెరవేరని



మాటలుగానే మిగిలిపోయాయని ఎద్దేవా చేశారు. మోసపూరిత బడ్జెట్‌తో ప్రజలను మభ్యపెట్టి, వాగ్దానాలను గాలికొదిలేసిన కాంగ్రెస్ పార్టీకి రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, మండల నాయకులు తునికి సాయిలు, గోపగాని రమేష్, చింతకంటి భాస్కర్, గోపగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారిని ఆశీర్వదించిన జర్నలిస్టు సంఘం నాయకులు

విజన్ ఆంధ్ర (శంకరపట్నం మార్చ్ 20) చిన్నారి త్రిషిక ను జర్నలిస్టు సంఘ నాయకులు ఆశీర్వదించినట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఐజేయు రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్ర సంపత్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడారు. కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం, ముత్తారం గ్రామానికి చెందిన గట్టు సాయి సుజిత సందీప్ కుమార్ల కుమార్తె త్రిషిక ప్రథమ జన్మదినం సందర్భంగా ఏర్పాటుచేసిన, పుట్టినరోజు కార్యక్రమానికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం నాయకులు హాజరై త్రిషికను ఆశీర్వదించినట్లు సంపత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకరపట్నం మండల అధ్యక్షుడు జక్కోజు రమేష్, మాజీ అధ్యక్షులు దండు సమ్మయ్య, జిల్లా ఈసీ మెంబర్ గాజుల స్వామి, ఉపాధ్యక్షులు బుర్ర సత్యనారాయణ, గొట్టే అర్జున్, కోశాధికారి మోతే సదానందం, సంఘం నాయకులు బూర్ల రాజు, మొలుగూరి వేణుగోపాల్ గౌడ్, కాశి పాక సంపత్, మేడిశెట్టి భూమయ్య, పిన్ రెడ్డి తిరుపతి రెడ్డి, తదితరులు ఉన్నారు.

## కోతుల పరారుకు చింపాంజీ వేషధారణలో మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్, వార్డ్ సభ్యుడు



గంభీరావుపేట మార్చి 20 (విజన్ ఆంధ్ర): గంభీరావుపేట మండల కేంద్రంలో ప్రజలను తీవ్ర హింసల గురి చేస్తున్న కోతులను గ్రామం నుండి పారాదోలడానికి , మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి వార్డు సభ్యుడు చిలుక ప్రశాంత్ లు కలిసి చింపాంజీ వేశాధారణలో శుక్రవారం రోజున విన్నుతనముగా ఆయా వార్డులలో తిరుగగా . వారి చింపాంజీ వేషాధారణ చూసి కోతులు కొన్ని చోట్ల నుండి మరొక చోటికి పరుగులు తీసాయి. వారు మాట్లాడుతూ,సమష్టి కృషితో ఒకే సారి 16 వార్డులలో ఈ విధంగా చేసినట్లుయితే కొంత మేరకు గ్రామంలో కోతుల నివారణ చేయవచ్చని ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, వార్డు సభ్యులు చిలుక ప్రశాంత్ తెలిపారు.

## పెద్ద శంకరంపేట్ మండల తపస్ కార్యవర్గ ఎన్నిక

పెద్ద శంకరంపేట్: విజన్ ఆంధ్ర: పెద్ద శంకరంపేట్ మండల తపస్ కార్యవర్గ ఎన్నిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో టి పి యు ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుజ్జరి రవి , మండల అధ్యక్ష, సత్య కుమార్, ప్రధాన కార్యదర్శిలు వర్స ప్రవీణ్, సమక్షంలో మండల కమిటీని ప్రకటించారు. మండల గౌరవ అధ్యక్షులుగా కాన్షీ రామ్ జాదవ్, ఉ పాధ్యక్షులుగా ఎన్ సచిన్ కుమార్, కోశాధికారిగా ఎన్ లక్ష్మణ్, కార్యదర్శులుగా కె సాయికుమార్, పి ఉదయ్ కుమార్, కె.గంగాధర్, బి.శ్రీనివాస్, ఎం.శివకృష్ణ మహిళ కార్యదర్శులుగా యుపిఎస్. కోలపల్లికి చెందిన అనురాధ,జడ్పీహెచ్ఎస్ శంకరంపేట కు చెందిన సంపూర్ణ, ఎం జె పి టి పాఠశాల ప్రిన్సిపాల్ ప్రతిభ ఏకగ్రీవంగా ఎంపికైనట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు రవి మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న డి ఎ , పి ఆర్ సి లను వెంటనే ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిచో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు.



# బోధన్ లో ఈద్గా ను పరిశీలించిన అధికారులు...

బోధన్,మార్చి20 (విజన్ ఆంధ్ర) : బోధన్ పట్టణంలోని బై పాస్ రోడ్ లో గల ఈద్గాను అధికారులు శుక్రవారం పరిశీలించారు. శనివారం రంజాన్ పండుగను పురస్కరించుకొని ప్రార్థనలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, విద్యుత్ సరఫరా, పార్కింగ్ ఏర్పాట్లు, భద్రతా చర్యలను వారు సమీక్షించారు. ముఖ్యంగా భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున పోలీసు బందోబస్తును కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు.

మున్సిపల్ సిబ్బంది ద్వారా ఈద్గా పరిసరాల్లో శుభ్రత చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.



ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విఠల్, ఏసీపీ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, సీఐ వెంకటనారాయణ, ట్రాఫిక్ ఎస్ఐ మహేష్,పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులు ఉన్నారు.

# చేవెళ్ల మార్కెట్ యార్డ్‌లో మేకలు, గొర్రెల సంత ప్రారంభం

చేవెళ్ల,మార్చి 20 (విజన్ ఆంధ్ర): గొర్రెలు, మేకల వ్యాపారులకు ఒకే చోట సౌకర్యవంతంగా కొనుగోలు, అమ్మకాలు నిర్వహించుకునే విధంగా ఈ సంత ఏర్పాటు చేయడం ఎంతో ప్రయోజనకరం అని చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని మార్కెట్ కార్యాలయం ఆవరణలో మేకలు, గొర్రెల క్రయ విక్రయ సంతను శుక్రవారం ప్రారంభించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే మేకల మండిని ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు, వ్యాపారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఆదాయాన్ని పెంచుకోవాలని కోరారు. చేవెళ్ల ప్రాంత ప్రజలు కూడా ఈ మార్కెట్ సదుపాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కాసుల రాముగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్యగౌడ్, వైస్ చైర్మన్ బేగరి రాములు, మాజీ సర్పంచ్, కౌన్సిలర్ బండారి



శైలజాఆగిరెడ్డి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు లొంక శ్రీనివాస్ గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు, డైరెక్టర్లు, స్థానిక పశుపోషకులు పాల్గొన్నారు.

# నిరుపేద వందమంది మైనారిటీలకు నిత్యవసర సరుకులు పంపిణీ

గంభీరావుపేట మార్చి 20 (విజన్ ఆంధ్ర) : గంభీరావుపేట మండల కేంద్రంలో శుక్రవారం రోజున సిద్దిపేట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పవిత్ర రమజాన్ మాసాన్ని పురస్కరించుకుని పేద మరియు అర్హులైన కుటుంబాలకు రేషన్ కిట్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో సుమారు 100 నిరుపేద కుటుంబాలకు రేషన్ కిట్లు అందజేయబడ్డాయి.

ఈ కార్యక్రమం స్థానిక ముస్లిం ఫంక్షన్ హాల్‌లో ఫౌండేషన్ కన్వీనర్ మహమ్మద్ లాయిక్ ముహియుద్దీన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సందర్భంగా స్థానిక ప్రజలు సిద్దిపేట్ ఫౌండేషన్ సేవలను ప్రశంసిస్తూ, ముఖ్యంగా స్థాపకుడు సాదత్ నజీర్ మరియు బాధ్యత వహిస్తున్న మహమ్మద్ అజీమ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. లబ్ధిదారులు ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమ నిర్వహణలో మహమ్మద్ షుఐబ్ వసీం, నియాజ్ అల్ ముస్తఫా, షెహ్‌బాజ్ షారిఫ్ తదితరులు కీలక పాత్ర పోషించారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో జామియా మస్జిద్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ మహబూబ్ అలీ, మాజీ వక్ఫ్ బోర్డు జిల్లా ఉపాధ్యక్షుడు




మహమ్మద్ అస్లమ్, జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు సయ్యద్ జుబేర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీదుద్దీన్ ఖాలిద్, జామియా మస్జిద్ మాజీ నిర్వహణ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ అసఫ్ అలీ సాదత్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రం

చేవెళ్ల,మార్చి 20 (విజన్ ఆంధ్ర): వేసవిలో ప్రయాణికులకు తాగునీటి సదుపాయం కల్పించడం అభినందనీయమని, ఈ కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగకరమని ఆర్టీసీ అధికారి తెలిపారు. శుక్రవారం చేవెళ్ల బస్ స్టేషన్‌లో శ్రీ సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో, చేవెళ్ల మండల కన్వీనర్ నక్క రామ గౌడ్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వేసవిలో తాగునీటి అవసరం ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని కోరారు. అనంతరం నక్క రామగౌడ్ మాట్లాడుతూ... "మానవ సేవే మాధవ సేవ" అనే బాబా నినాదంతో ప్రజలకు సేవ చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. వేసవిలో ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు




చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. బస్ స్టేషన్‌కు వచ్చే ప్రయాణికులకు, బాటసారులకు తాగునీటిని పంపిణీ చేశారు. వేసవికాలం ముగిసే వరకు చలివేంద్రాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

## ఇందూరులో కాషాయ ధ్వజావిష్కరణ

**హైందవ సంస్కృతిని కాపాడుకుందామని పిలుపు**

**ఘనంగా ఉగాది ఉత్సవాలు**

**పాల్గొన్న కాషాయ శ్రేణులు**



నిజామాబాద్ మార్చ్ 20:( విజన్ ఆంధ్ర) : నిజామాబాద్ నగర శివారులోని సారంగాపూర్ హనుమాన్ దేవాలయ పరిసరాల్లోని, సమర్థ రామదాసు చౌరస్తాలో శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ సేవా సమితి ఆధ్వర్యంలో కాషాయ ధ్వజావిష్కరణ కార్యక్రమం గురువారం అత్యంత వైభవంగా జరిగింది. సమర్థ రామదాసుతోపాటు ఛత్రపతి శివాజీ మహారాజ్ కలిసున్న విగ్రహం వద్ద వరుసగా రెండో ఏడాది సైతం, ఉగాది పండగ సందర్భంగా కాషాయ ధ్వజాన్ని ఆవిష్కరించారు. ఈమహిమాన్విత కార్యక్రమానికి సారంగాపూర్ ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ శశి మహారాజ్, నాగభూషణ్ గురుస్వామి, కార్పొరేటర్ బంటు రాము హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ధ్వజావిష్కరణ చేస్తూ, హైందవ ధర్మాన్ని, అందులోని ఆధ్యాత్మిక స్ఫూర్తిని లోకానికి చాటారు.

ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ శివాజీ పాటిల్ మాట్లాడుతూ... ప్రజలందరికీ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. "నాడు ఛత్రపతి శివాజీ మహారాజ్ హిందూ ధర్మ రక్షణ కోసం కాషాయ ధ్వజాన్ని ఎగురవేసేవారు. ఆ సంప్రదాయాన్ని స్మరించుకుంటూ, మన సంస్కృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది" అని ఆయన పేర్కొన్నారు. కాషాయ ధ్వజావిష్కరణలో హనుమాన్ భక్తులు మరియు స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్యంగా ఆనంద్, బబురు, విజయ్, నాగరాజు, నగేష్, రాజు, ప్రదీప్, సాయి, సాయి రాములు, నితిన్, కార్తీక్, సంజయ్, బాబు, గంగాధర్, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, నరసింహులు, గోవింద్ మహారాజ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అకాల మరణం చెందిన భీమన్న కుటుంబానికి భారీగా ఆర్థిక సహాయం

అలంపూర్ మార్చి 20 (విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం షాబాద్ గ్రామంలో అకాల మరణం చెందిన భీమన్న కుటుంబానికి యువత, గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో అందరూ పాల్గొని అతని కుటుంబానికి అండగా మేమున్నామంటూ యువకులు సైతం ఎవరికి తోచినంత వారు ఆర్థిక సాయం చేశారు. ఇప్పటివరకు మొత్తం దాదాపు 4,00,000/- రూపాయలు సమకూర్చారు.ఇంకా ఎవరైనా కూడా కుటుంబానికి అండగా నిలవాలని ప్రతి ఒక్కరికి కోరుకుంటున్నామని, ఎందుకంటే అతని మీదనే అతని కుటుంబం ఇన్ని రోజులు ఆధారపడింది. ఇప్పుడు ఆ ఆధారం కాస్త లేదు కాబట్టి పిల్లలకి కుటుంబ సభ్యులకి అండగా నిలవాలన్న షాబాద్ యువత తెలియజేశారు.

## ఘనంగా ప్రారంభమైన కోట మైసమ్మ బ్రహ్మోత్సవాలు

**-రావుస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్,శ్రీ కాకతీయ స్కూల్స్ ఆధ్వర్యంలో మహా అన్నదానం**



కారేపల్లి,మార్చి 20(విజన్ ఆంధ్ర) : కారేపల్లి మండల పరిధిలోని శ్రీ కోటమైసమ్మ తల్లి దేవాలయంలో పవిత్ర బ్రహ్మోత్సవాలు శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు,ఈఓ కె.వేణుగోపాలాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. మంగళవాయిద్యాలు,మంగళతోరణములు, మహావిద్యపాశుపత హటరీమము కొడమంచిలి ఫణి కమార్ నేతృత్వంలో ఘనంగా జరుపగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని,ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.కాగా గత 13 సంవత్సరాలుగా దేవాలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా అన్న ప్రసాద కార్యక్రమం దాతల సహకారంతో నిర్విఘ్నంగా కొనసాగుతుంది.మొదటి రోజైన శుక్రవారం అన్నప్రసాద కార్యక్రమానికి డాక్టర్ రవి,కల్పన రావుస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఇల్లెందు,శ్రీ కాకతీయ స్కూల్స్ ఇల్లందు,శ్రీ దండ రామచందర్ దాతల సహకారంతో నిర్వహించిన మహా అన్నప్రసాద ప్రసాద వితరణ కార్యక్రమంలో సుమారు వెయ్యి మంది భక్తులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమ కన్వీనర్ గా తాటిపల్లి సుబ్బారావు, ఆలయ సిబ్బంది పర్సా సాయి,పగడాల మోహన్ కృష్ణ,ఏలుగురు మధుబాబు,సైపా రాజశేఖర్,గందె సురేష్,చందా చక్రధర్,నూకఆనందరావు, అరవపల్లి రాధాకృష్ణ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో 'తైల' విప్లవం :

**పల్లెల్లో పామాయిల్ సాగు వైపు గిరిపుత్రుల అడుగులు**

**ఏజెన్సీ అటవీ గ్రామాల్లో అరుదైన సాగు**

**అంతర పంటలతో రైతులకు అధిక దిగుబడి**



చర్ల, మార్చి 20 (విజన్ ఆంధ్ర): ఏజెన్సీలోని మారుమూల ఆదివాసి గ్రామాల రైతులలో నూతన సాగు విప్లవం ప్రారంభమైంది, సాంప్రదాయ పంటలకు స్వస్తి పలికి, వాణిజ్య పంటల సాగుతో ఆర్థిక పురోభివృద్ధి సాధించే దిశగా చర్ల మండలంలోని ఏజెన్సీ రైతులు అడుగులు వేస్తున్నారు, ముఖ్యంగా చర్ల మండలం లోని అటవీ ప్రాంతమైన కుర్నపల్లి పంచాయతీ పరిధిలోని ఎర్రబోరు, బోడనీళ్లు, దానవాయిపేట వంటి మారుమూల గ్రామాల్లో గిరిజన రైతులు పామాయిల్ సాగును ఒక యజ్ఞంలా ప్రారంభించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కొందరు రైతులు సుమారు ఒక్కొక్కరు 4 నుండి 5 ఎకరాల్లో ఈ తోటల పెంపకం చేపట్టడం విశేషం. పామాయిల్ సాగులో గిరిజన ఆదివాసి రైతు పాయం గణపయ్య మనోభావం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తుండటంతో గిరిజన పంక్షేత్రాల్లో కొత్త ఆశలు చిగురించాయి, మొక్కల కొనుగోలుపై పూర్తిస్థాయి సబ్సిడీ అందుతుండటంతో రైతులు సాగుపై మొగ్గు చూపుతున్నారని , డ్రిప్ ఇరిగేషన్ తో కేవలం మొక్కలకే కాకుండా, డ్రిప్ పరికరాలపై కూడా రాయితీలు కల్పిస్తున్నారని, ప్రోత్సాహక నగదు గా ఎకరానికి రూ. 4,000/- చొప్పున ప్రోత్సాహకం అందిస్తుండటం విశేషంగా భావిస్తున్నాం అని. అంతర్గత పంటలతో అదనపు ఆదాయం పామాయిల్ సాగులో మొక్కల మధ్య ఉండే 9 మీటర్ల దూరాన్ని రైతులు సమర్థవంతంగా వినియోగించుకుంటున్నామని, పామాయిల్ ఎదుగుతున్న క్రమంలో అంతర్గత పంటలుగా మొక్కజొన్న, జామ మరియు పుచ్చ ,మిర్చి తోటలను సాగు చేస్తున్నాం అని గత ఏడాది మొక్కజొన్న పంట వేయడం జరిగిందని మంచి లాభం వచ్చిందని ఏడాది మిర్చి తోటకు ప్రణాళిక రూపొందిస్తున్నారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాడు ఇక్కడి రైతు పాయం గణపయ్య . దీనివల్ల ప్రధాన పంట ఆదాయం వచ్చే వరకు వేచి చూడాల్సిన అవసరం లేకుండా, తక్కువ ఖర్చుతోనే అదనపు లాభాలు పొందుతున్నాం అని ఎక్కువ పూజల ఖర్చు కూడా లేకుండా ఇంట్లో వారందరం కలిసి పని చేస్తున్నాం అని ఎర్రబోర్ కు చెందిన రైతు పాయం గణపయ్య అనే రైతు ఆనందం వ్యక్తం చేస్తున్నారు

**కొన్ని ప్రాంతాల్లో అవగాహన లోపం**

రైతుల ఆవేదన నూతన పంట కావడంతో గిరిజన రైతులకు ఈ సాగులో కొన్ని సాంకేతిక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇతర ప్రాంతాల్లో మొక్కలు గుబురుగా పెరుగుతుంటే, ఇక్కడ కొన్ని సన్నగా పెరుగుతున్నాయని, రకం విషయంలో తమకు మోసం జరిగిందేమోనని రైతులు కొందరు ఆందోళన చెందుతున్నారు,మొక్కల ఎదుగుదల దశలోనే చీడపురుగులు ఆశిస్తుండటంతో పంట దెబ్బతింటోందని రైతులు వాపోతున్నారు, సాగు నీటి యాజమాన్యం, మందుల వినియోగంపై సరైన అవగాహన లేక కొందరు రైతులు ఇబ్బంది పడుతున్నారు మొక్క ఎదుగుతున్న దశలో కాయలు కాస్తున్న గెలలను నరికివేయాలని దాని ద్వారా లేదంటే చెట్టు ఎదుగుదల నిలిచి కింద స్థాయిలోనే ఆగిపోతుందని ఈ ప్రాంత రైతులు గమనించలేకుండా ఉన్నారు, వీరికి మండల వ్యవసాయ అధికారి సూచనలు చాలా అవసరం చెప్పుకొస్తున్నారు, అటవీ ప్రాంతంలో స్థిరపడిన వలస ఆదివాసీలకు ఆయిల్ ఫెడ్ అధికారులు తగిన శిక్షణ ఇచ్చి, క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తే ఈ ఏజెన్సీ గ్రామాలు పామాయిల్ సాగులో ఆదర్శంగా నిలుస్తాయి. అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి తమను ఆదుకోవాలని ఎర్రబోరు గిరిజన రైతులు కోరుతున్నారు.

## పంచాయతీ సిబ్బందికి ఇన్సూరెన్స్ మౌలిక సదుపాయాలు కల్పించాలి

బూర్గంపాడు మండల ప్రతినిధి మార్చి 20 (విజన్ ఆంధ్ర) : సారపాక మేజర్ గ్రామపంచాయతీ కార్మికులు రోజు ఉదయం 5 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు పనిచేస్తున్న పంచాయతీ కార్మికులు అని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు తెలిపారు వారి పరిస్థితి ఏ విధంగా ఉందో చూడండి ఎంతటి కష్టమైనా ఎంత ప్రమాదమైన ఆ కార్మికులు డ్రైనేజీలో ఇరుక్కుపోయిన చెత్త గాని చనిపోయిన కుక్కలు గాని పిల్లులు ఇతర జంతువులు ఎటువంటి దుర్వాసన వచ్చిన కానీ తట్టుకొని ఆ డ్రైనేజీలు క్లీనింగ్ చేస్తున్న పంచాయతీ కార్మికులు పాములు తేళ్లు కాటేస్తే ఏంటి కార్మికుల పరిస్థితి వారి పేరు మీద ఎటువంటి బీమా ఇన్సూరెన్స్ లేవు వారి కుటుంబం బజారున పట్టమే కదా

కానీ వారి వేతనం ఎంత తెలుసా కేవలం రోజుకి 350 బయట పనికి పోయిన కార్మికులకి 800 నుండి 700 రూపాయలు రోజు వారి కూలి ఇస్తున్నారు పంచాయతీ కార్మికులకు వారికి ఏదైనా రోగాలు



వస్తే ఆస్పత్రికి సరిపోవు ఇంత దారుణమైన పరిస్థితి సారపాక మేజర్ గ్రామపంచాయతీలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పంచాయతీ కార్మికులకు 18 వేల రూపాయలు ఇస్తామని ఆనాడు సమ్మె చేస్తుంటే వారి దగ్గరకు వచ్చి హామీ ఇచ్చారు కానీ అధికారం లోకి వచ్చాక వారి ఊసే లేదు

రెండు సంవత్సరాలు దాటింది ఎటువంటి పురోగతి పంచాయతీ కార్మికుల కు లేదు వారి కష్టాలు చూడండి ఎంత దారుణంగా ఉందో కార్మికులకు కనీసానికి 18000 ఇవ్వాలని చట్టం ఉంది కానీ దాని ఉల్లంఘిస్తూ రోజుకి 350 కూలి ఇస్తున్నారు వారికి ఎటువంటి ఇన్సూరెన్స్ లేదు ఈ ఎస్ఐ లేదు బీమా భద్రత లేదు వారి రెక్కలు ముక్కలు చేసి పనిచేసే లాస్ట్ కి అనారోగ్యానికి గురైతే ఇంట్లో పండుకోవాల్సిందే కార్మికులకు క్యాన్సర్ వచ్చి చాలామంది చనిపోయారు పంచాయతీ కార్మికులు ఇలాంటి పరిస్థితులలో కనీసం వేతనం ఐటిసి పిఎస్పీడీ నుంచి వస్తున్న నిధులు నుండి వారికి కేటాయించాలి నెలకి 18000 రూపాయలు ఇవ్వాల్సిన అవసరం ఉందని

సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు డిమాండ్ చేస్తున్నారు

# వెంకటాపురం లో గ్రామ సభ



## - పారదర్శక పాలన అందిస్తాం సర్పంచ్ తాటి సరస్వతి,ఉప సర్పంచ్ షర్ఫుఉద్దీన్

వెంకటాపురం ( నూగూరు) మార్చి 20 (విజన్ ఆంధ్ర): ములుగు జిల్లా, వెంకటాపురం గ్రామ పంచాయతీ లోని వెంకటాపురం గ్రామం లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ తాటి సరస్వతి అధ్యక్షతన తొలి గ్రామ సభ ఉత్సాహభరిత వాతావరణం లో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం నిర్వహించారు.సర్పంచ్ ,పాలకవర్గం బాధ్యతలు స్వీకరించిన తొలి ఈ సమావేశానికి గ్రామ ప్రజలు హాజరై తమ సమస్యలు, అభ్యర్థనలు పంచుకున్నారు.సభ లో ప్రధానంగా మౌలిక వసతుల అభివృద్ధి, అంతర్గత రహదారులు, డ్రైనేజీ, త్రాగునీటి సమస్యలు, పరిశుభ్రత, విద్యుత్ కార్యక్రమల అమలు వంటి పలు అంశాలపై చర్చించారు.సర్పంచ్ తాటి సరస్వతి,ఉప సర్పంచ్ షర్ఫుద్దీన్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి లో ఎలాంటి రాజకీయాలు ఉండవు,ప్రజల అవసరాలు మా పాలనకు మార్గదర్శకం.అంతే కాక మౌలిక వసతులు బలపడితేనే గ్రామం ముందుకు సాగుతోంది.ప్రతి కుటుంబానికి ఉపాధి కల్పించడం, అధికారులు, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు కలిసి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని అని అన్నారు.ప్రజల సూచనలు, సమస్యలను ఎప్పుడూ పరిగణనలోకి తీసుకుంటూ పారదర్శక పాలన అందిస్తామని తెలిపారు.

-గ్రామ సభ లో ప్రధానంగా విద్యుత్ సరఫరా పై మాట్లాడారు. నాయకుల గుడెంలో గుడుంబా విచ్చల విడిగా విక్రయాలు జరుగుతున్నాయి అని, కుటుంబాలు రోడ్డున పడి ఆర్థికంగా నష్టపోతున్నారు అని గుడుంబా విక్రయాల పై చర్యలు తీసుకోవాలని నాయకుల గూడెం ఆవాస ప్రాంత ప్రజలు సభ ముఖం గా వినతి పత్రం అందజేశారు. ఈ గ్రామ సభ కు 24 శాఖలకు సంబంధించిన అధికారులు హాజరు కావలిసి ఉండగా 15 నుంచి 20 శాఖల అధికారులు దుమ్మా కొట్టారు.సభ కు హాజరు కాని శాఖల పై మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కి నివేదిక అందజేస్తామని పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ సభకు తెలిపారు. తొలి గ్రామ సభ సానుకూల వాతావరణం లో ముగియడంతో నూతన ఆశలు చిగురించాయి. ఈ సభ కు పంచాయతీ పాలక వర్గ సభ్యులు, గ్రామ ప్రజలు,పురం ప్రముఖులు పాల్గొన్నారు.

## కారు అద్దాలు పగల గొట్టి నగదు చోరీ...

బోధన్, మార్చి20 (విజన్ ఆంధ్ర) : గుర్తు తెలియని వ్యక్తులు ఆగి ఉన్న కారు అద్దాలు పగలగొట్టి నగదును చోరీ చేసిన ఘటన బోధన్ పట్టణంలో శుక్రవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం పట్టణంలోని గోశాల రోడ్ లో గల యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముందు భాధితుడు హరిబాబు కారు ఆపి బ్యాంకులోకి వెళ్లారు. తిరిగి వచ్చి చూసే సరికి కారులో ఉన్న 3లక్షలు చోరీకి గురైనట్లు వాపోయారు. సమాచారం అందుకున్న సీఐ వెంకటనారాయణ ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## డాక్టర్ సీలం కవిత రెడ్డిని సన్మానించిన నిజామాబాద్ ప్రెస్ క్లబ్ కమిటీ

నిజామాబాద్ మార్చ్ 20:( విజన్ ఆంధ్ర) నిజామాబాద్ నగరంలో శుక్రవారం నివాసంలో డాక్టర్ సీలం కవిత రెడ్డి ప్రముఖ సీనియర్ గైనకాలజిస్ట్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ పదవి బాధ్యతలు స్వీకరించిన తర్వాత నిజామాబాద్ వారి స్వగృహంలో నిజామాబాద్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేను అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ప్రజారోగ్య పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని ఆమె చెప్పారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం అందేలా కార్యాచరణ రూపొందించి ముందుకు సాగుతానన్నారు. హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఇన్స్టిట్యూట్ను మరింత అభివృద్ధి చేస్తానని డాక్టర్ కవితారెడ్డి పేర్కొన్నారు. మీడియా మిత్రుల సూచనలు సలహాలతో కార్యాచరణ రూపొందించి నిజామాబాద్ జిల్లాకు ఏమి అవసరము అనే విషయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పంచరెడ్డి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి వాగ్మారి సుభాష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బి. రాజు, జాయింట్ సెక్రటరీ ఆంజనేయులు, ఈసీ సభ్యులు జయపాల్, రవి కుమార్, సుదర్శన్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సిల్వర్ డేల్ స్కూల్లో రంజాన్ వేడుకలు



చేవెళ్ల,మార్చి 20 (విజన్ ఆంధ్ర): ప్రేమ, త్యాగం, సహనం వంటి విలువలను ప్రతిబింబించే రంజాన్ పండుగ విద్యార్థుల్లో మతసామరస్యాన్ని పెంపొందిస్తుందని సిల్వర్ డేల్ స్కూల్ కరస్పాండెంట్ మోహన్ చారి తెలిపారు. శుక్రవారం చేవెళ్ళ లోని సిల్వర్ డేల్ స్కూల్లో రంజాన్ పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపన్యాసాల ద్వారా పవిత్ర మాస ప్రత్యేకతలను వివరించారు. సాంప్రదాయ దుస్తుల్లో చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గ్రీటింగ్ కార్డులు పంచుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోహన్ చారి రంజాన్ సందేశాన్ని వివరించారు. ప్రిన్సిపల్ సునీతరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## షాపూర్ నగర్ చౌరస్తాలో సమయస్ఫూర్తితో స్పందించి ప్రమాదాన్ని నివారించిన ఆంధ్రజ్యోతి ప్రతినిధి



కుత్బుల్లాపూర్, మార్చి 20 (విజన్ ఆంధ్ర); కుత్బుల్లాపూర్ పరిధిలోని షాపూర్ నగర్ చౌరస్తాలో గురువారం మధ్యాహ్నం చోటుచేసుకున్న ఓ ఘటనలో ఫోటో జర్నలిస్ట్ సమయస్ఫూర్తి వాహనదారులను ప్రమాదం నుంచి కాపాడింది. అద్దాలు లోడ్ చేసిన ఓ ఆటో టర్నింగ్ తీసుకునే సమయంలో అకస్మాత్తుగా ఒరిగి, అందులోని అద్దాలు రహదారిపై పడిపోవడంతో ముక్కలు ముక్కలుగా పగిలిపోయాయి.
దీంతో రోడ్డుమీద అద్దాల ముక్కలు చెల్లాచెదురుగా విరిగిపడి, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులకు తీవ్రమైన ప్రమాద పరిస్థితి ఏర్పడింది. కొంతసేపు ట్రాఫిక్ కూడా అంతరాయం కలిగింది.
ఈ పరిస్థితిని గమనించిన ఆంధ్రజ్యోతి ఫోటో జర్నలిస్ట్ వెంటనే స్పందించి, తన వృత్తి బాధ్యతలను మించి సామాజిక బాధ్యతను చాటారు. సమీపంలో ఉన్న చెరుకు రసం బండి వద్ద పనిచేస్తున్న చింటూ సహకారంతో కలిసి రహదారిపై ఉన్న అద్దాల ముక్కలను జాగ్రత్తగా తొలగించి మార్గాన్ని శుభ్రం చేశారు.
వారి చొరవతో తక్కువ సమయంలోనే రహదారి సురక్షితంగా మారి, వాహనదారులు ఎలాంటి ఆటంకం లేకుండా ప్రయాణం కొనసాగించారు. ప్రమాదం సంభవించే అవకాశాన్ని ముందుగానే అడ్డుకోవడంలో ఈ చర్య కీలకంగా నిలిచింది.
జర్నలిస్ట్ చూపిన సేవాభావం, బాధ్యతాయుత వైఖరి స్థానిక ప్రజల ప్రశంసలు అందుకుంటోంది. అవసరమైన సమయంలో స్పందించి సమాజానికి సేవ చేయడం నిజమైన జర్నలిజం లక్షణమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.
ఈ ఘటన సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరిస్తే ప్రమాదాలను సులభంగా నివారించవచ్చని స్పష్టం చేస్తోంది.

# ఈ నెల 22 న... సీఎం రేవంత్ రెడ్డి నర్మెట్ట రాక

### రూ 9 వేల కోట్ల రైతు భరోసా నిధుల విడుదల

### రైతు సదస్సును విజయవంతం చేద్దాం

### సిసి రోడ్డుకు శంకుస్థాపన చేసిన మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



గజ్వేల్, 20 మార్చి 2026 (విజన్ ఆంధ్ర) : నర్మెట్ట లోని ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని సీఎం రేవంత్ రెడ్డి ఈ నెల 22వ తేదీన ప్రారంభించి రైతులకు అంకితం చేయనున్నట్లు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం వర్గల్ మండలం అంబర్ పేటలో సర్పంచ్ భాగ్యలక్ష్మి కుమార్ యాదవ్ తో కలిసి సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. సిద్దిపేట జిల్లాతో పాటు సమీప ప్రాంతాల అన్నదాతలు ఆయిల్ ఫామ్ పంటను సాగు చేయగా, ఫ్యాక్టరీ ప్రారంభంతో వారు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న సమస్యకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. రైతు సంబరాల సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టగా, నియోజకవర్గం నుండి రైతులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. అయితే అదే రోజున సీఎం రేవంత్ రెడ్డి రూ 9 వేల కోట్లు రైతు భరోసా నిధులు విడుదల చేయనున్నట్లు చెప్పారు. రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వరితో పాటు ఆయిల్ ఫామ్ పంట సాగుకు అన్ని రకాలుగా ప్రోత్సహిస్తూ సబ్సిడీలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల మెప్పు పొందుతున్నట్లు గుర్తు చేశారు. గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి అడిగిన అభివృద్ధి పథకాలు, నిధులు మంజూరి చేస్తుండగా, అర్హులైన ప్రతి పేదకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు కేటాయిస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గ గ్రామాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని రూ 5 కోట్ల 41 లక్షల వ్యయంతో సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణశీ చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలను పేదలశీదరికి చేర్చుతుండగా, వాటిని సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ మోహన్, మండల పార్టీ మాజీ అధ్యక్షులు సదానంద రెడ్డి, కాంగ్రెస్ సర్పంచ్ ఫోరం అధ్యక్షులు వెంకటేష్, మాజీ ఎంపీటీసీ నీల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాయి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది వేడుకల్లో పాల్గొన్న.... నార్నే శ్రీనివాస రావు



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర మార్చ్ 20 : తెలుగు నూతన సంవత్సరం 'శ్రీ పరాభవ' నామ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని హైదర్ నగర్ డివిజన్‌లో కిందికుంట పార్క్‌లో తెలుగు భాషా ఉగాది వేడుకలను అత్యంత వైభవంగా కార్పొరేటర్ సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు మరియు పంచాంగ శ్రవణం స్థానిక ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి.హో అనంతరంహోహైదర్ నగర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్హోనార్నే శ్రీనివాస రావుహోకి ఈ కార్యక్రమంలో ఘన సన్మానం జరిగింది. డివిజన్ అభివృద్ధికి ఆయన చేసిన విశేష కృషిని మరియు ప్రజలకు అందించిన సేవలను గుర్తించి, స్థానిక నివాసితులు మరియు నాయకులు ఆయనను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.అభివృద్ధి పనుల ప్రస్తావనహోతన పదవీ కాలంలో హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పన, పార్కుల అభివృద్ధి మరియు పారిశుధ్య పనులపై నార్నే శ్రీనివాస రావు ప్రత్యేక శ్రద్ధ చూపినందుకు గాను ఈ గౌరవం దక్కిందన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల ప్రతినిధులు, తెలుగు భాషా అభిమానులు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక మహిళలు, ప్రజలు పాల్గొని ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

## మౌల్ సాబ్‌కు రంజాన్ తోఫాను అందజేసిన యువ నాయకులు తలారి శ్రీనివాస్

### -సోదర భావంతో పండుగలన్ని జరుపుకోవాలి.

అందోల్ /సంగారెడ్డి మార్చ్ 20(విజన్ ఆంధ్ర ):వట్ పల్లి మండలం భూత్కూర్ గ్రామానికి చెందిన మజీద్ గురువు మౌల్ సాబ్ కు రంజాన్ పండుగ పర్వదినం సందర్భంగా మండల బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు తలారి శ్రీనివాస్ రంజాన్ తోఫాను అందజేశారు.ముందుగా గ్రామ ప్రజలందరికి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రజలందరు వారు చేసుకునే పండుగలను ఒకరినొకరు గౌరవించుకుంటూ సోదర భావంతో జరుపుకోవాలి అన్నారు.

## బాధితులకు అండగా

# ఆర్థిక సహాయం

### -మానవత్వం చాటుకున్న రేగోడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శాంరాయినోళ్ళ దిగంబర్ రావు.

అందోల్ /మెదక్ మార్చ్ 20(విజన్ ఆంధ్ర ): రేగోడ్ మండలం టీ.లింగంపల్లి గ్రామంలో అగ్ని ప్రమాదం జరిగిన విషయం తెలుసుకొని బేగరి పులమ్మ కు తనవంతు సహాయంగా 10,000/- రూ "లు, భర్తను కోల్పోయి కుటుంబ గడవడానికి ఇబ్బంది పడుతున్న శామామ్మ కు 10,000/- రూ "లు, నిరుపేద ఒంటరిగా జీవిస్తున్న వృద్ధురాలు గున్ను బీ కీ 5,000/-రూ " లకు నగదును అందజేసి మానవత్వాన్ని రేగోడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శాంరాయినోళ్ళ దిగంబర్ రావు చాటుకున్నారు.గ్రామంలో సామాజిక సేవా కార్యక్రమాల్లో శాంరాయినోళ్ళ వారి కుటుంబం ఎప్పుడు ముందుంటుందని ఈ సందర్భంగా బాధితులు తెలుపుతూ శాంరాయినోళ్ళ దిగంబర్ రావు కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ శివాజీ రావు,డైరెక్టర్ గ్రామ అధ్యక్షులు జైపాల్ రెడ్డి,సర్పంచ్ ఆనందం,ఉప సర్పంచ్ అమృత్ రావు,డా.అక్బర్ అలీ,వార్డు సభ్యులు ఖాజా,అశోక్ రావు,యాదుల్,తాజోద్దీన్ యువ నాయకులు చంద్రయ్య,సంతోష్ రావు, సుభాష్ రావు,ఆమెర్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సామాజిక వర్గానికి రంజాన్ శుభాకాంక్షలు

- నెలరోజులపాటు కఠిన ఉపవాస దీక్ష
- మానవతావాదాన్ని శాంతిని చాటే గొప్ప పండుగ రంజాన్
- వికారాబాద్ మండల బి ఆర్ ఎస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ గయాజ్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 20 ( విజన్ ఆంధ్ర ) : పవిత్ర దైవ గ్రంథం ఖురాను అవతరించినది రంజాన్ మాసంలోనే అవతరించిందని వికారాబాద్ మండల బి ఆర్ ఎస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ గయాజ్ అన్నారు. రంజాన్ పండుగకు మరో పేరు "ఈద్ ఉ ల్ ఫితర్" అని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన విజన్ ఆంధ్ర జిల్లా ప్రతినిధి మాచన్నగారి గైబులు ముదిరాజ్ తో మాట్లాడారు. ఈ నెలలో ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఫిత్రా జకాత్ దానధర్మాలు చేస్తుంటారు. పండుగలు మన జీవన ప్రవంతిలో భాగమై మన జాతీయతకు, సంస్కృతీ వికాసానికి దోహదం చేస్తాయి. ' పండుగ ' అనేది ఏ మతానికి సంబంధించినదైనా సరే..... దాని వెనుక ఒక సందేశం దాగి వుంటుంది. ' పండుగ ' మానావాళికి హితాన్ని బోధిస్తుంది. ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే "రంజాన్" పండుగ సైతం ఇదే హితాన్ని మానవాళికి అందిస్తుంది. ముస్లింలు చాంద్రమాన కేలండర్ను అనుసరిస్తారు. చాంద్రమానాన్ని అనుసరించే ఇస్లామీయ కేలండర్ తొమ్మిదవ నెల "రంజాన్", దీనిని ముస్లింలు అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు. దానికి ప్రధానమైన కారణం ' దివ్య ఖురాన్' గ్రంథం ఈ మాసంలో అవిర్భవించడమే! క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే "రంజాన్" మాసం. రంజాన్ మాసం ఆత్మ నియంత్రణ దైవభక్తి దానధర్మాలకు ప్రతీక. నెల రోజుల పాటు పగలు ఉపవాసం (రోజా) ఉంటూ, ఖురాన్ పఠిస్తూ, పేదలకు సహాయం (జకాత్) చేస్తారు. మానవతావాదాన్ని, శాంతిని చాటుతూ, అల్లాహ్‌కు కృతజ్ఞతలు తెలిపే పెద్ద పండుగ రంజాన్ అని ఆయన గుర్తు చేశారు. కోపాన్ని, చెడు ఆలోచనలను అదుపులో ఉంచుకుని, దైవచింతనతో గడపడం, ఆధ్యాత్మికతను పెంపొందించుకోవడం రంజాన్ మాసం ముఖ్య ఉద్దేశం. నెల రోజుల ఉపవాసాల తర్వాత, నెలవంక కనిపించాక జరుపుకునే సంబరమే ఈద్-ఉల్-ఫితర్. అందరూ కొత్త బట్టలు ధరించి, ప్రత్యేక ప్రార్థనలు (నమాజ్) చేసి, షీర్ ఖుర్మా తింటూ ఆనందాన్ని పంచుకుంటారు. రంజాన్ పండుగ మానవులలో ఓర్పు, దయ, సోదరభావాన్ని పెంపొందిస్తుందని ఆయన చెప్పారు.




# ఘనంగా రంజాన్ తోఫా పంపిణీ

### - చిన్నంబావిలో వెల్లివిరిసిన సోదరభావం

### ముస్లిం కుటుంబాలకు సర్కారు కానుక..

### ఆనందం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు..!

చిన్నంబావి, మార్చి 20: (విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ఏటా అందజేసే 'రంజాన్ తోఫా' కానుకలను వనపర్తి జిల్లా చిన్నంబావి మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం ఘనంగా పంపిణీ చేశారు. మండల పరిధిలోని కొప్పునూరు గ్రామ మసీదు వద్ద సర్పంచ్ వడ్డేమాన్ బిచ్చన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీచుపల్లి యాదవ్ కలిసి ముస్లిం కుటుంబాలకు కిట్లను అందజేశారు. అదేవిధంగా పెద్ద మారూర్ గ్రామంలో సర్పంచ్ కేతాపాగ జయమ్మ లక్ష్మయ్య, ఉపసర్పంచ్ నరేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ, ప్రతి ముస్లిం కుటుంబం రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కానుకలను అందిస్తోందని, మత సామరస్యాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్



అగ్గనగారి సుదర్శన్ రెడ్డి, వార్డు సభ్యులు తగరం శ్రీనివాసులు, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ బాలు యాదవ్, తెలుగు మధు, తగరం కాన్సిరాం, మేడిపల్లి ఇంద్రసేనారెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, ముస్లిం సోదర సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తమను ఆదుకుంటున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావుకు లబ్ధిదారులు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న ఎక్సలెంట్ భాషా హై స్కూల్ ....

### - నేడు జాతీయ ఇన్ స్పైర్ అవార్డుకు మరో విద్యార్థిని ఎంపిక...

### -జాతీయ ఇన్ స్పైర్ అవార్డు - మనక్, 2026కు ఎక్స్ లెంట్ భాషా హై స్కూల్ విద్యార్థి నీ ఎంపిక..

పినపాక, మార్చి 20(విజన్ఆంధ్ర) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, ఇ. బయ్యారం లో గల ఎక్స్ లెంట్ భాష హై స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న జి. గీతిక రూపొందించిన "కొండ ప్రాంతాలలో సురక్షిత ప్రయాణం"(సేఫ్ జర్నీ ఎట్ ఘాట్ రోడ్డు) అను వినూత్న ఆలోచనకు గాను జాతీయ స్థాయిలో ఇన్స్ పైర్ అవార్డు బి మనక్,2026 కు ఎంపికైనట్లు ఎక్స్ లెంట్ విద్యాసంస్థల (ఎక్స్ లెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్) చైర్మన్ యూసఫ్ షరీఫ్ తెలిపారు. జాతీయ స్థాయిలో ఎంపికైనందుకు విద్యార్థినిని పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ఎక్స్ లెంట్ విద్యాసంస్థల చైర్మన్ యూసఫ్ షరీఫ్ మాట్లాడుతూ.... పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులలో సైన్స్, పరిశోధన మరియు ఆవిష్కరణల పట్ల ఆసక్తిని పెంపొందించడానికి భారత ప్రభుత్వం ఇన్స్ పైర్ అవార్డుబిమనక్ అనే బృహత్తర కార్యక్రమాన్ని తీసుకువచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమం మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులలోని నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.జాతీయ స్థాయిలో ఎంపికైన ఉత్తమ ఆలోచనల రూపకల్పనకు కేంద్ర ప్రభుత్వం రూ.10,000 ల నగదు పురస్కారం ఇవ్వడంతో పాటు జిల్లా, రాష్ట్ర మరియు జాతీయస్థాయి సైన్స్ ప్రదర్శనలలో పాల్గొనే అవకాశం కల్పిస్తుందని అన్నారు.ప్రతి సంవత్సరం ఇన్స్ పైర్ అవార్డు బి మనక్ కు ఎక్స్ లెంట్ విద్యా సంస్థల , విద్యార్థినిబి విద్యార్థులు ఎంపిక కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.తాజాగా వెలువడిన నవోదయ ఎంట్రన్స్ టెస్ట్ లో 17వ ర్యాంకు సొంతం చేసుకున్న ఎక్సలెంట్ నేడు జాతీయ స్థాయిలో మరొక విద్యార్థిని ఎంపిక కావడం పట్ల ఎక్సలెంట్ భాషా హై స్కూల్ యాజమాన్యానికి తల్లిదండ్రులు,మండల ప్రజలు అభినందనలు తెలిపారు. జాతీయ స్థాయి ఈ కార్యక్రమంలో ఎక్స్ లెంట్ విద్యాసంస్థల డైరెక్టర్లు ఖాదర్ షరీఫ్, యాకూబ్ షరీఫ్,ముక్కు నరసారెడ్డి బండారు నరేంద్ర, ప్రిన్సిపల్ అంకం సురేష్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలు పార్టీ సిద్ధాంతాలను కట్టుబడి ఉండాలి

### -మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణ రావు పటేల్

బైంసా :20మార్చ్:విజన్ ఆంధ్ర. ముధోల్ నియోజకవర్గ కేంద్రంలోని ఆయా మండలాల్లోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పార్టీ సిద్ధాంతాలను కట్టుబడి ఉండాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావు పటేల్ అన్నారు. శుక్రవారం బైంసా పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్మల్ జిల్లా డీసీసీ కమిటీ సభ్యులుగా ఎన్నికైన సభ్యులకు సన్మాన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన డీసీసీ జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులకు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నూతన జిల్లా కమిటీ సభ్యులు సైనికులుగా పనిచేయాలన్నారు.పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజా సమస్యలను పరిష్కారానికి కట్టుబడి పనిచేయాలని ఆకాంక్షించారు. అనంతరం నూతన జిల్లా కమిటీ సభ్యులను ముధోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల గంగారెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## గౌతమ బుద్ధుడు చూపిన మార్గంలో పయనిద్దాం



### ప్రముఖ బౌద్ధ బిక్షువు ధమ్మ బోధి

ముధోల్ :మార్చ్ 20:విజన్ ఆంధ్ర : ప్రపంచానికి శాంతి అహింసను బోధించిన గౌతమ బుద్ధుడు చూపిన మార్గంలో పయనిద్దామని ప్రముఖ బౌద్ధ భిక్షువు ధమ్మ బోధి అన్నారు. మండల కేంద్రమైన ముధోల్లోని నాగ్ సేన్ నగర్ లోని శీల్ శాంతి బుద్ధ విహార్ లో భారతీయ బౌద్ధ మహాసభ ఆధ్వర్యంలో ఖేర్ దాన్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా సమతా సైనిక్ దళ్ సైనికులు కవాతు నిర్వహించారు. అనంతరం గౌతమ బుద్ధుడు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలకు దీప దూప పూజలు చేసి పంచశీలాలు త్రిశరాన్ని అందించారు. ఉపాసకులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు స్నేహభావంతో ఉండాలని సూచించారు. అదేవిధంగా మూఢనమ్మకాలకు దూరంగా ఉంటూ వైజ్ఞానిక మార్గాన్ని అనుసరించాలన్నారు. పంచశీలాలు త్రిశరనాలు అష్టాంగ మార్గాన్ని ఆచరించడంతో జీవితాన్ని సుఖవంతం చేసుకోవచ్చని పేర్కొన్నారు. యువత ఉన్నతమైన ఆశయంతో ముందుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఉపాసకులు బుద్ధ దర్శన యాత్ర ద్వారా ప్రత్యక్షంగా ప్రముఖ బౌద్ధ క్షేత్రాలను సందర్శించి ఉన్నతమైన అనుభూతిని పొందారన్నారు. ఈ సందర్భంగా బుద్ధవందన కు సంబంధించిన పాకెట్ బుక్కును ఉపసకులకు పంపిణి చేశారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బౌద్ధ ఉపాసక, ఉపాసికలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన గూడెం రాములు యాదవ్

మర్పల్లి మార్చ్ 20 (విజన్ ఆంధ్ర): పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదర సోదరీమణులందరికీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు గూడెం రాములు యాదవ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగ శాంతి, సహనం, ప్రేమ, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ పవిత్ర మాసంలో ఉపవాసాలు, ప్రార్థనలు మనుషులలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలని, అల్లాహ్ ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. సమాజంలో ఐక్యత, సామరస్య వాతావరణం మరింత బలపడాలని ఆయన కోరుకున్నారు.



# రాష్ట్ర బడ్జెట్‌లో సంక్షేమానికి పెద్దపీట..

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 20, (విజన్ ఆంధ్ర) తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన 2026-27 వార్షిక బడ్జెట్ పూర్తిగా సామాన్య, పేద ప్రజల పక్షపాతి అని డాక్టర్ నరేష్ జాదవ్ కొనియాడారు. ఇది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని, ముఖ్యమంత్రి దార్శనికతకు ఈ బడ్జెట్ అద్దం పడుతోందని ఆయన స్పష్టం చేశారు.

సంక్షేమం, అభివృద్ధి జోడెద్దులుగా మొత్తం 3,24,234 కోట్ల వ్యయంతో ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి బాటలు వేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

గ్రామీణ, పట్టణ ప్రాంతాల అభివృద్ధికి, అలాగే విద్య మరియు సాగునీటి రంగాలకు బడ్జెట్‌లో సింహభాగం కేటాయించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధికి: 33,688 కోట్లు విద్యా రంగానికి: 26,674 కోట్లు నీటిపారుదల రంగానికి: 22,615 కోట్లు పురపాలక, పట్టణాభివృద్ధికి: 17,907 కోట్లు కేటాయించడం ద్వారా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ఇస్తున్నప్రాధాన్యతస్పష్టమవుతోందన్నారు. పేద ప్రజల భవిష్యత్తుకు భరోసా ఇస్తూ.. రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు 5 లక్షల జీవిత బీమా కవరేజీని అందించే "ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం" తీసుకురావడం దేశ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ నిర్ణయం అని ఆయన ప్రశంసించారు. అలాగే, పేద విద్యార్థుల ఆకలి తీర్చే మధ్యాహ్న భోజన పథకాన్ని ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా విస్తరించడం గొప్ప పరిణామం అన్నారు. చదువుకునే బాలికలనుప్రోత్సహించేందుకు ఎలక్ట్రిక్ స్కూటర్లు అందించాలన్న ప్రభుత్వ నిర్ణయం మహిళా సాధికారతకు బాటలు వేస్తుందని తెలిపారు.రాష్ట్ర తలసరి ఆదాయం 4,18,931 కు చేరుకోవడం, అలాగే జాతీయ సగటును మించి 10. % వృద్ధి రేటును నమోదు చేయడం మన రాష్ట్ర ఆర్థిక పురోగతికి,రేవంత్ అన్న నాయకత్వం లో కాంగ్రెస్ ప్రభుత్వ సుపరిపాలనకు తిరుగులేని సాక్ష్యమని డాక్టర్ నరేష్ జాదవ్ స్పష్టం చేశారు. ఈ బడ్జెట్ ద్వారా ప్రతి గడపకూ సంక్షేమ ఫలాలు అందుతాయని, తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అద్భుతమైన బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆలయ అభివృద్ధికి తన వంతు సాయంగా అందించిన....ప్రేమ కుమార్

కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) మార్చ్ 20: కూకట్‌పల్లి నియోజకవర్గంలోని శ్రీ వివేకానంద నగర్ అల్లాపూర్ గాయత్రీ నగర్ డివిజన్లో వెలసి ఉన్న శ్రీ కనకదుర్గ నాగదేవత సహిత పోచమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ పులిగోల్ల శ్రీనివాస్ యాదవ్, ప్రెసిడెంట్ కాయితి యాదవ రెడ్డి,ప్రధాన కార్యదర్శి కల్వల ఏడుకొండలు మరియు జనసేన నాయకులు పవన్ నాయుడు ఆహ్వానం మేరకు జనసేన పార్టీ కూకట్‌పల్లి ఇన్చార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ విచ్చేసి అమ్మవారి దర్శనానంతరం ఆలయ నిర్మాణంలో భాగంగా ఆలయ ప్రాంగణం లోని ఫ్లోరింగ్ కీ అవసరమైన గ్రానైట్ ఇస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆలయ కమిటీ వారు ప్రేమ కుమార్ ని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ ప్రజల విశ్వాసమే నా బలం దేవాలయ అభివృద్ధి నా బాధ్యత అని మమ్మారెడ్డి ప్రేమ కుమార్ స్పష్టం చేశారు భక్తుల సహకారంతో ఈ పవిత్ర కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఆత్మూరి మోహన్, పాదం సూర్య, జయమ్మ శ్రీను,గణేశుల నాగేశ్వరరావు, జెల్లా రవి, సూర్యనారాయణ లలిత మాత గ్రూప్ సభ్యులు,మహిళలు మరియు భక్తులు పాల్గొన్నారు.



# ప్రకృతి సమతూల్యతలో పిచ్చుకల పాత్ర కీలకం

### -- కారేపల్లి రేంజ్ పరిధిలో పిచ్చుకలపై అవగాహన...

కారేపల్లి,మార్చి 20(విజన్ ఆంధ్ర) సాంకేతిక అభివృద్ధిలో భాగంగా పెరిగిన కాలుష్యం, చరవాణుల వాడకంలో భాగంగా పెరిగిన వికిరణత పిచ్చుకల మనుగడకు ముప్పు వాటిల్లుతోందని ఫారెస్ట్ అధికారులు అన్నారు.ప్రపంచ పిచ్చుకల దినోత్సవం మార్చి 20నీ పురస్కరించుకుని శుక్రవారం కారేపల్లి ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఏడాది "పిచ్చుకలకు అనుకూలమైన నగరాలు,సమాజాలను సృష్టించడం" అనే ఇతివృత్తంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులు మాట్లాడుతూ.. ప్రస్తుతం అంతరించిపోతున్న పక్షి జాతులలో పిచ్చుకలు ప్రధానమైనవని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రకృతి సమతుల్యతలో పిచ్చుకల పాత్ర కీలకమని,వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని గుర్తు చేశారు. పిచ్చుకలను కాపాడుకోవడం ద్వారానే మనం పర్యావరణాన్ని,భావితరాల మనుగడను కాపాడుకోగలమని తెలిపారు.వేసవి కాలం దృష్ట్యా పిచ్చుకల దాహాన్ని,ఆకలిని తీర్చడానికి ప్రతి ఒక్కరూ తమ ఇంటి బయట,డాబాల పైన చిన్న పాత్రలలో నీటిని,చిరుధాన్యాలను ఉంచాలని అటవీ శాఖ కోరుతోంది.మన చుట్టూ ఉన్న పిచ్చుకలకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడం ద్వారా వాటి జీవనానికి అండగా నిలవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వి.ఎస్.ప్రొడిటన్,ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ డి. చక్రవర్తి,వి.కిషోర్ కుమార్,ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్ఉష,పద్మ,సైదా,గాంధీ,పుష్పలత,నాగరాజు,శ్రీకాంత్,రమేష్,చందర్,సిద్ధరావు,కవిత తదితరులు పాల్గొన్నారు.

# 9 గంజాయి మొక్కలు స్వాధీనం

కలిగి ఉండి, బేలసరి రాంపూర్ గ్రామానికి వచ్చి మరో నిందితుడు పుర్క నాగోరావ్ వద్ద నుంచి రూ. 200కు గంజాయి కొనుగోలు చేసినట్లు తెలియజేశారు. దీంతో వెంటనే పోలీసులు పుర్క నాగోరావ్ ఇంటిపై దాడి చేయగా, అతను తన పెరట్లో గంజాయి మొక్కలు పెంచుతూ, అవసరమున్న వారికి విక్రయిస్తున్నట్లు ఒప్పుకున్నాడు. అలాగే దైవాజ్ఞ రాజ్‌కుమార్‌కు కూడా గంజాయి అమ్మినట్లు తెలిపారు. అతని ఇంటి పెరట్లో ఉన్న 5 గంజాయి మొక్కలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

అదేవిధంగా విచారణలో పుర్క నాగోరావ్ మరియు దైవాజ్ఞ రాజ్‌కుమార్ ఇద్దరూ కలిసి, అదే గ్రామానికి చెందిన సిడం శ్రీనివాస్ కూడా గంజాయి మొక్కలు పెంచుతూ, అప్పుడప్పుడు గంజాయి విక్రయిస్తున్నట్లు తెలిపారు. దీంతో బీంపూర్ పోలీసులు మరో నిందితుడు సిడం శ్రీనివాస్ ఇంటికి వెళ్లగా, అతను ఇంటి వద్ద లేకపోవడంతో, అతని తల్లి సిడం లక్ష్మీ సమాచారం ఇవ్వగా, వారి పెరట్లో 4 గంజాయి మొక్కలు ఉన్నట్లు గుర్తించారు. ఇక్కడ 4 మొక్కలు స్వాధీనం చేసుకున్నారు.

మొత్తంగా 9 గంజాయి మొక్కలు మరియు 13 గ్రాముల ఎండు గంజాయి స్వాధీనం చేసుకుని భీంపూర్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా జైనథ్ సర్కిల్ సి.ఐ జి. శ్రావణ్ మాట్లాడుతూ --- గంజాయి సాగు, విక్రయం, వినియోగంపై ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, గ్రామాల్లో ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై ప్రజలు సమాచారం అందించాలని సూచించారు. జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని పిలుపునిచ్చారు. యువత, ప్రజలు మాదకద్రవ్యాలకు, గంజాయి కి దూరంగా ఉండాలని తెలిపారు.

ఈ కేసు నందు కొనుగోలు చేసినవారు, విక్రయించినవారు ఇరు వర్గాల వారిపై కూడా కఠిన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. గంజాయి పండించిన వారికి ప్రభుత్వ పథకాలు రాకుండా సిఫార్సు చేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీంపూర్ ఎస్సై విక్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రంలోకి మొబైల్ ఫోన్‌లు అనుమతించరాదు

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల మార్చి 20( విజన్ ఆంధ్ర) : పరీక్షా కేంద్రాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ మొబైల్ ఫోన్లు అనుమతించరాదని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

పదో తరగతి పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. జిల్లాలో పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో నియమ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని, భద్రతా ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలని పోలీస్ శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షలు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు చీఫ్ సూపరింటెండెంట్ పర్యవేక్షణలో కచ్చితంగా నిర్వహించాలని, పరీక్ష ప్రారంభానికి ముందు సిబ్బందితో సమన్వయ సమావేశం నిర్వహించి అవసరమైన సలహాలు, సూచనలు తెలియజేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో ఎవరైనా మొబైల్ ఫోన్‌తో కనిపిస్తే, సంబంధిత చీఫ్ సూపరింటెండెంట్‌పై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే సస్పెన్షన్ విధించబడుతుందని హెచ్చరించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో తప్పనిసరిగా క్లాక్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఉపాధ్యాయులకు ఎఫ్ఆర్ఎస్ వ్యవస్థ లేకపోవడంతో పరీక్షా కేంద్రాలకు మొబైల్ ఫోన్లు తీసుకురావాల్సిన అవసరం లేదని తెలిపారు. అలాగే మహిళ ఇన్విజిలేటర్లు హ్యాండ్ బ్యాగ్స్‌ను పరీక్ష కేంద్రాల్లోకి తీసుకురాకూడదని స్పష్టం చేశారు. పరీక్ష ప్రారంభానికి ముందు టాయిలెట్స్ మరియు బెంచీలను పూర్తిగా తనిఖీ చేయాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, కస్టోడియన్లు, సిబ్బంది తమ విధులను అత్యంత అప్రమత్తంగా నిర్వహిస్తూ కట్టుదిట్టంగా తనిఖీలు చేపట్టాలని సూచించారు. పరీక్షా కేంద్రంలో పనిచేసే సిబ్బంది ఒకసారి కేంద్రంలోకి ప్రవేశించిన తరువాత తిరిగి బయటకు వెళ్ళకూడదని తెలిపారు. ప్రశ్నపత్రాల బాధ్యతలో ఉన్న ఇన్విజిలేటర్ పరీక్ష పూర్తయ్యే వరకు సీసీటీవీ పర్యవేక్షణలోనే ఉండాలని తెలిపారు. మిడ్ డే మీల్స్ సిబ్బందికి కూడా మొబైల్ ఫోన్లు అనుమతించరాదని, పోలీస్ సిబ్బంది కూడా ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురాకూడదని ఆదేశించారు. ఇప్పటివరకు పరీక్షలు విజయవంతంగా నిర్వహించబడినట్లు తెలిపారు. రాబోయే పరీక్షల్లో వంద శాతం హాజరు, ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించి మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ముఖ్యంగా గణితం, సైన్స్, సోషల్, ఇంగ్లీష్ సబ్జెక్టుల్లో ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షలను పారదర్శకంగా, కట్టుదిట్టంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఎఎస్పి శంకర్, డిఇఓ విజయలక్ష్మి, అన్ని మండలాల విద్యాధికారులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీలు నెరవేర్చాలి

## జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించిన బిజెపి



గద్వాల మార్చి 20 (విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు రామాంజనేయులు ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు శుక్రవారం బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డికె. అరుణమ్మ అదేనుసారం జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి సూచన మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీలు వాగ్దానాలు తీర్చాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఏవో భూపాల్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇవ్వడం జరిగింది. కానీ వాటిలో ఏ ఒక్క హామీ కూడా ఇప్పటివరకు పూర్తిగా అమలు కాలేదు. ముఖ్యంగా యువతకుజాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, వృద్ధాప్య, వితంతు , దివ్యాంగులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, పేదలకుగృహ నిర్మాణ పథకం, రైతులకు రైతు భరోసా, భూ సమస్యల పరిష్కారం వంటి అనేక హామీలు ఇప్పటికీ అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మీద నమ్మకం పెట్టుకొని ఓటు వేసిన ప్రజలు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారు

మండలంలో రైతులు తీవ్రమైన ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా సమయానికి అందకపోవడంతో రైతులు పెట్టుబడుల కోసం అప్పులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు.

అలాగే వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులకు ప్రభుత్వం అందించే ఆసరా పెన్షన్లు అర్హులైన లబ్దిదారులకు అందడంలేదని అన్నారు.

పేదలకు ప్రభుత్వం ప్రకటించినగృహ నిర్మాణ పథకంకింద అర్హులైన లబ్దిదారులకు వెంటనే ఇళ్లు మంజురు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని మనవి చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు దరఖాస్తులు సమర్పించినప్పటికీ వారి సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదు. ఆ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని కోరారు.

సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి మండల పరిధిలోని ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిలు రవి కుమార్ ,కేకే రెడ్డి, శ్యామ్ రావ్,రాష్ట్ర కౌన్సిల్ మేంబర్ బండల వెంకట రాములు, గద్వాల పోటీ చేసిన అభ్యర్థి శివారెడ్డి,పట్టణ అధ్యక్షురాలు జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు సమత మధు గౌడ్,రజక జయశ్రీ, కౌన్సిలర్లు శాలన్న, చంద్ర శేఖర్, మాజీ కౌన్సిలర్లు బండల పాండు,లక్ష్మి నారాయణ, మండల అధ్యక్షులు తిరుపతి రెడ్డి, గోపాల్ కృష్ణ,నరసింహులు, భగత్ ,శ్రీనివాసులు, బిజెపి నాయకులు మళ్ళెం దొడ్డి వెంకటేశ్వర రెడ్డి,అనిల్,పాండు,పవన్,మోహన్ రెడ్డి, రజకనరసింహ,మోహన్,రామకృష్ణ,అమర్నాథ్,బిజెపి పట్టణ,మండల నాయకులు ,బిజెవైఎం నాయకులు ,కార్యకర్తలు, తదితరులు హాజరయ్యారు.

# గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో ముగిసిన తైబజార్, పశువుల సంత బహిరంగ వేలం

**- మొత్తం ఆదాయం రూ. 89 లక్షలు**

**- మున్సిపల్ చైర్ పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్**

**-మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్**



గజ్వేల్, 20 మార్చి 2026 (విజన్ ఆంధ్ర) : గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తైబజార్ మరియు పశువుల సంత నిర్వహణ హక్కుల కోసం శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్ అధ్యక్షతన, కమీషనర్ వెంకట గోపాల్ ఆధ్వర్యంలో పారదర్శకంగా ఈ ప్రక్రియ కొనసాగింది. ఈ వేలంలో మొత్తం 21 మంది పాల్గొన్నారు. తీవ్రమైన పోటీ మధ్య ఈ. భిక్షపతి గరిష్టంగా రూ. 70 లక్షలు పాడి తైబజార్ నిర్వహణ హక్కులను దక్కించుకున్నారు. పశువుల సంత కోసం నిర్వహించిన వేలంలో 32 మంది పోటీ పడగా, టీ. రాజేశం అత్యధికంగా రూ. 19 లక్షలకు వేలం పాడి హక్కులను పొందారు. ఈ రెండు వేలాల ద్వారా మున్సిపాలిటీకి మొత్తం రూ. 89,00,000 (ఎనభై తొమ్మిది లక్షల రూపాయల) ఆదాయం సమకూరిందని అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పాలకవర్గ సభ్యులు, మేనేజర్, కార్యాలయ సిబ్బంది, వేలం దారులు పాల్గొన్నారు.

# గాజులరామారంలో ఫుట్‌పాత్ ఆక్రమణలపై కఠిన చర్యలు

**- దుకాణదారులకు చివరి హెచ్చరిక**

**- ఖాళీ చేయకపోతే వస్తువుల స్వాధీనం, ట్రాఫిక్ పోలీసులతో కలసి చర్యలు**

కుత్బుల్లాపూర్, మార్చి 20 (విజన్ ఆంధ్ర): గాజులరామారం సర్కిల్ పరిధిలో ఫుట్‌పాత్‌లు, రహదారులపై దుకాణ యజమానులు చేపడుతున్న ఆక్రమణలు తీవ్ర సమస్యగా మారిన నేపథ్యంలో మున్సిపల్ అధికారులు కఠిన చర్యలకు సిద్ధమయ్యారు. ఈ ఆక్రమణల కారణంగా పాదచారులు రోడ్లపై నడవాల్సి వస్తుండటంతో తరచూ ప్రమాదాలకు గురవుతున్నారని అధికారులు గుర్తించారు. పాదచారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఫుట్‌పాత్‌లను పూర్తిగా ఖాళీ చేయించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ మేరకు దుకాణ యజమానులు స్వచ్ఛందంగా తమ ఆక్రమణలను తొలగించుకోవాలని కోరుతూ ఆడియో ప్రకటనల ద్వారా విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు. అధికారుల సూచనలను పట్టించుకోని వ్యాపారులపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఫుట్‌పాత్‌లు, రోడ్లపై ఉంచిన వస్తువులను ట్రాఫిక్ పోలీసుల సహకారంతో బలవంతంగా స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. పట్టణంలో ట్రాఫిక్ సాఫీగా సాగేందుకు, పాదచారులకు సురక్షిత మార్గం కల్పించేందుకు అందరూ సహకరించాలని గాజులరామారం ఉప కమిషనర్ శ్రీపాద రామేశ్వర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దుకాణ యజమానులు బాధ్యతగా వ్యవహరించి మున్సిపల్ అధికారులకు సహకరించాలని కోరారు.

# నేత్రదానం చేసిన గుండా సత్తయ్య కుటుంబానికి అభినందన పత్రం అందజేత

రామగిరి మార్చి 18(విజన్నా ఆంధ్ర )రామగిరి మండలం బేగంపేట్ గ్రామానికి చెందిన కీర్తిశేషులు గుండా సత్తయ్య మృతిచెందిన నేపథ్యంలో, వారి కుటుంబ సభ్యులు చేసిన గొప్ప సేవగా నేత్రదానం నిర్వహించబడింది. ఈ సందర్భంగా గుండా సత్తయ్య కుటుంబానికి అభినందన పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ మరియు సదాసేయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. కుటుంబ సభ్యులు తీసుకున్న ఈ సేవా నిర్ణయం సమాజానికి ఆదర్శంగా నిలిచిందని నిర్వాహకులు ప్రశంసించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి మరియు లయన్స్ క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ, నేత్రదానం అనేది మరణానంతరం కూడా ఇద్దరికి చూపు అందించే అత్యంత గొప్ప దానం అని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇలాంటి సేవా కార్యక్రమాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నేత్రదానం చేసినందుకు గుండా సత్తయ్య కుటుంబ సభ్యులకు ద్వాదశ కార్యక్రమం సందర్భంగా అభినందన పత్రం అందజేసి, వారి సేవాభావాన్ని సత్కరించారు. ఈ కార్యక్రమంలో సదాశివ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి లింగమూర్తి, లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ సెక్రటరీ నల్లవెల్లి శంకర్, ముల్యారు శ్రీనివాస్, కాటం సత్యం, ముత్యాల శ్రీనివాస్, చంటి, సర్పంచ్ కుమార్, ఉప సర్పంచ్, గ్రామ శాఖ అధ్యక్షులు శంకర్ తదితరులు పాల్గొని తమ మద్దతును తెలిపారు.

# రోబోటిక్ టెక్నాలజీతో ఆపరేషన్లు సులభ తరం



### శాస్త్ర చికిత్స ద్వారా ఆపరేషన్ సక్సెస్ చేసిన యశోద వైద్యులు

### విలేకరుల సమావేశంలో డాక్టర్ కిరణ్ కుమార్ వెల్లడి

మిర్యాలగూడ, మార్చ్ 20 (విజన్ ఆంధ్ర) : మారుతున్న కాల పరిస్థితులకు అనుగుణంగా సాంకేతిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకొని వైద్యశాస్త్రంలో ఎన్నో అద్భుతాలు ఆవిష్కరించబడుతున్నాయని అందులో భాగంగా రోబోటిక్ టెక్నాలజీతో అసాధ్యమైన ఆపరేషన్ సైతం సులభంగా చేయవచ్చునని హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్ ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. శుక్రవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో పూర్తిగా దెబ్బతిన్న ఇద్దరు వ్యక్తుల కాళ్లను రోబోటిక్ చికిత్స ద్వారా సక్సెస్ చేశామన్నారు. దామరచర్ల మండలం కొండ్రపోలు గ్రామానికి చెందిన ఆడవత్ బిక్కు , కోదాడకు చెందిన పి లక్ష్మారెడ్డి అని ఇద్దరు రోడ్డు ప్రమాదంలో ఇరువురి కాళ్లు పూర్తిగా చిద్రమైనవని అన్నారు. అసాధ్యమైన వీరి ఆరోగ్యాన్ని తమ రోబోటిక్ పరిజ్ఞానం ద్వారా సుమారు 5 గంటల పాటు శ్రమించి ఆపరేషన్ను సక్సెస్ చేశామని తెలిపారు. దేశంలోనే అత్యంత నిపుణులు కలిగిన వైద్య బృందం యశోద హాస్పిటల్ లో ఉన్నారని, కష్టతరమైన ఆపరేషన్లను సైతం సులభంగా చేసి రోగి ప్రాణాలను కాపాడేందుకు అత్యంత నిబద్ధతతో సర్వీసు ఇస్తామన్నారు. కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజర్ రాంప్రకాష్ తోపాటు ఇతరులు ఉన్నారు.

# బడ్జెట్ మోసం – హైదరాబాద్ ప్రజలకు అన్యాయం: ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

### నగరాన్ని మూడు భాగాలుగా విభజించి దోపిడీ యత్నం... నిర్మాణాలపై అదనపు భారం అంటూ ఆరోపణలు

హైదరాబాద్, మార్చి 20 (విజన్ ఆంధ్ర): రాష్ట్ర బడ్జెట్పై బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపి వివేకానంద్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ బడ్జెట్లో అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తూ "చెవిలో పూలు పెట్టినట్లు" వ్యవహరించారని ఆయన ఆక్షేపించారు. ముఖ్యంగా హైదరాబాద్ ప్రజల ప్రయోజనాలను పూర్తిగా విస్మరించారని అన్నారు. హైదరాబాద్ నగర అభివృద్ధి పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త ప్రణాళికలు తెరపైకి తీసుకొస్తున్నప్పటికీ, వాటి వెనుక దాగి ఉన్న అసలు ఉద్దేశం దోపిడీనేనని ఆయన విమర్శించారు. నగరాన్ని మూడు భాగాలుగా విభజించి, అధికార పార్టీ నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం అవకాశాలు సృష్టించుకుంటున్నారని పేర్కొన్నారు. గతంలో తాము వ్యక్తం చేసిన అనుమానాలు ఇప్పుడు నిజమవుతున్నాయని ఆయన అన్నారు. నగరంలోని విలువైన భూములపై కన్నేసిన ప్రభుత్వం, రియల్ ఎస్టేట్ రంగంపై అదనపు భారం మోపే




ప్రయత్నం చేస్తోందని వివేకానంద్ ఆరోపించారు. హైదరాబాద్లో నిర్మాణాలు చేపట్టే ప్రతి బిల్డింగ్కు స్క్వేర్ ఫీట్కు రూ. 100 నుంచి రూ. 200 వరకు వసూలు చేసే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నారని తెలిపారు. ఈ విధంగా సేకరించిన నిధులను రాష్ట్ర అభివృద్ధికి కాకుండా ఇతర ప్రాంతాలకు మళ్లించే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్ వల్ల సాధారణ ప్రజలు, మధ్యతరగతి, నిర్మాణ రంగంపై ఆధారపడిన వర్గాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం తక్షణమే తన విధానాలను పునఃసమీక్షించి, ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మొత్తానికి, రాష్ట్ర బడ్జెట్పై రాజకీయ వేడిమి పెరుగుతున్న నేపథ్యంలో, అధికార–ప్రతిపక్షాల మధ్య విమర్శలు మరింత ముదురుతున్నాయి. హైదరాబాద్ అభివృద్ధి, ఆదాయ వనరుల వినియోగంపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి ఎక్సిక్యూటివ్ మెంబర్ గా యం.డి ఖుర్షీద్



యాదాద్రి మార్చి 20 వలిగొండ (విజన్ ఆంధ్ర) మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు 3 వ వార్డు మాజీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు యం.డి ఖుర్షీద్ ను గురువారం నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి పాలకవర్గం లో ఎక్సి క్యూటివ్ మెంబర్ గా నియమించారు ఈ సందర్భంగా ఖుర్షీద్ మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు పార్టీ కోసం ఎల్లవేళలా ముందుండి పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తానని తెలిపారు

# న్యాయమైన డిమాండ్ల కొరకు రోడ్డెక్కిన ఆశ వర్కర్లు - హుస్నాబాద్‌లో ఆశా వర్కర్ల ముందస్తు అరెస్టులు



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 20 సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఆశా వర్కర్లను స్థానిక పోలీసులు ఎక్కడికక్కడ ముందస్తు అరెస్టులు చేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ల ప్రధాన డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ శుక్రవారం అసెంబ్లీకి పిలుపునివ్వడంతో ముందస్తుగా నియోజకవర్గంలో ఆశ వర్కర్లను ఎక్కడికక్కడ అరెస్టులు చేశారు. హుస్నాబాద్ లోని మంత్రి పొన్నం ప్రభాకర్ క్యాంప్ కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడానికి ఆశ వర్కర్లు ప్రయత్నించడంతో మార్గమధ్యంలోని పోలీసులు అరెస్టు చేశారు. దీంతో ప్రధాన రహదారి పైనే ఆశ వర్కర్లు ధర్నా నిరసన తెలిపారు. ఆశా వర్కర్లను అక్కన్నపేట పోలీస్ స్టేషన్ హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ లలో తరలించారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్లు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని సామరస్యంగా పోరాడుతుంటే వేకువ జామున పోలీసులు అరెస్టు చేయడం ఏమిటని, ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు. చాలీచాలని జీతాలతో జీవితం గడుపుతున్నామని, తమ ఉద్యోగాలకు భద్రత లేదని వెంటనే తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని వారిని అరెస్టు చేయడం దుర్మార్గమని బిఎస్పి నాయకులు పచ్చిమట్ల రవీందర్ గౌడ్ బిఆర్ఎస్ నాయకులు అయిలేని మల్లికార్జున్ రెడ్డి, బిజెపి నాయకులు కవ్వ వేణుగోపాల్ రెడ్డి సిపిఐ నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# గాజు మల్కాపురంలో మత సామరస్య వేడుక

### ముస్లిం సోదరులకు ఘనంగా ఇఫ్తార్ విందు

పెన్ పహాడ్, మార్చి 20(విజన్ ఆంధ్ర ) : మానవత్వానికి మతం లేదని, ఐకమత్యమే గ్రామ సౌభాగ్యమని చాటిచెబుతూ మండల పరిధిలోని గాజు మల్కాపురం గ్రామంలో ముస్లిం సోదరులకు గురువారం స్థానిక మజీద్ నందు అత్యంత వైభవంగా ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ పవిత్ర రంజాన్ మాసంలో సోదరభావాన్ని చాటుతూ గ్రామ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు తమ ఉదారతతో ఈ విందుకు భారీ ఆర్థిక సహకారాన్ని అందించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ముఖ్యంగా సర్పంచ్ వెంకట్రాంరెడ్డి, మాజీ సర్పంచ్ బండి రామకృష్ణారెడ్డి , ఉప్పల రామ్ రెడ్డి తమ వంతు బాధ్యతగా తలో 10,000 రూపాయల చొప్పున విరాళం అందజేసి ఈ కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. వారితో పాటు ఉప సర్పంచ్ సొంటి ఆంజనేయులు గౌడ్ గారు 5,000 రూపాయలు, వార్డు సభ్యులు దేవి రెడ్డి సునంద రాంరెడ్డి మరియు బండి వినీత చిన్న కృష్ణారెడ్డి కలిసి 5,000 రూపాయల ఆర్థిక సాయాన్ని అందించి ఈ విందు విజయవంతం కావడానికి పూర్తి సహకారాన్ని అందించారు.

గ్రామ పెద్దలు చూపిన ఈ చొరవను, వారి సేవా గుణాన్ని ముస్లిం సోదరులతో పాటు గ్రామస్తులందరూ వేనోళ్ల కొనియాడుతున్నారు. కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి జరుపుకున్న ఈ ఇఫ్తార్ విందు గ్రామంలో పండుగ వాతావరణాన్ని నింపడమే కాకుండా, సమాజంలో శాంతి, సౌభాతృత్వానికి నిలువుటద్దంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ దాతలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, ఇలాంటి కార్యక్రమాలు గ్రామాభివృద్ధికి, ఐక్యతకు దోహదపడతాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దోసపహాడ్ పాఠశాల అభివృద్ధికి విరాళాల వెల్లువ

**:దాతల కృషి అభినందనీయం**



పెన్ పహాడ్, మార్చి 20 (విజన్ ఆంధ్ర): మండల పరిధిలోని దోసపహాడ్ అప్పర్ ప్రైమరీ పాఠశాల (ఖురా) అభివృద్ధికి గ్రామస్థులు, పూర్వ విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకు రావడం హర్షనీయమని పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మామిడి వెంకన్న కొనియాడారు. 'మన ఊరు – మన బడి' స్ఫూర్తితో పాఠశాల రూపురేఖలు మార్చేందుకు దాతలు పోటీపడుతుండటం విశేషం.

శుక్రవారం పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో, పాఠశాల ప్రహరీ గోడపై దేశ తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ చిత్రపటాన్ని వేయించడానికి పూర్వ విద్యార్థి మల్లెపల్లి వెంకటేశ్వర్లు రూ. 3,000 ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ మొత్తాన్ని మాజీ విద్యా కమిటీ చైర్మన్, ఆర్టిస్ట్ పెద్దపంగ కరుణానిధికి అందజేశారు.

ఈ సందర్భంగా ఇంచార్జ్ హెడ్ మాస్టర్ వెంకన్న మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి గ్రామస్థుల భాగస్వామ్యం ఎంతో అవసరమని, విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడంలో దాతల సహకారం మరువలేనిదని పేర్కొన్నారు. విద్యాభివృద్ధికి తోడ్పడుతున్న ప్రతి ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి జానీ వర్మ, ఉపాధ్యాయులు కళ్యాణి, విజయకుమారి, వై. వెంకన్న, విప్లవ కుమారు తదితరులు పాల్గొన్నారు.

## బోల్సాలో రూ, 10 లక్షలతో పాఠశాల అభివృద్ధి పనులు ప్రారంభం



తానూర్,మార్చి 20(విజన్ ఆంధ్ర): మండలంలోని బోల్సా గ్రామ పాఠశాల చుట్టూ రక్షణ గోడ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు, రూ,10 లక్షల వ్యయంతో చేపడుతున్న ఈ పనులను సర్పంచ్ సుదర్శన్, నాయకులు చందులాల్, జంగు పోతన్న ప్రారంభించారు, విద్యార్థుల రక్షణ కోసం ప్రభుత్వం నిధులు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డికి, ముధోల్ మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణ రావు పటేల్‌కు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు,

## శ్రీ జోగులాంబ న్యూరో మహేష్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

గద్వాల మార్చి 20 (విజన్ ఆంధ్ర) : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ సమీపంలో నూతన శ్రీ జోగుళాంబ న్యూరో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు.నూతన హాస్పిటల్ ను ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు.ఎమ్మెల్యే కి హాస్పిటల్ డాక్టర్లు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. అనంతర ఎమ్మెల్యే హాస్పిటల్ ను పరిశీలించి,ప్రజలకు మెరుగైన వైద్యము అందించాలని డాక్టర్లకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్, వైస్ చైర్మన్ శంకర్, కౌన్సిలర్స్ వేదవతి వెంకటేశ్వర్ రెడ్డి, చంద్రశేఖర్, సత్యం, బూరెడ్డిపల్లి సర్పంచ్ విజయ్, మాజీ కౌన్సిలర్ మురళి, నరహరి గౌడ్ నాయకులు సత్య రెడ్డి, సుదర్శన్, ఆనంద్ గౌడు, లక్ష్మన్న మధు, ప్రవీణ్, నాగ శంకర్, మధు శంకర్, చిరు, పూడూరు చిన్నయ్య, హాస్పిటల్ మేనేజ్మెంట్, రఘునాథ్ రెడ్డి, డాక్టర్స్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్స్ రద్దు రద్దు చేయాలి

**- పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు శ్రావణి**



గద్వాల మార్చి 20 (విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల కేంద్రంలో పి ఓ డబ్ల్యు మండల కమిటీ పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు శ్రావణి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. అనంతరం నిరసన చేపట్టారు.

పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు శ్రావణి మాట్లాడుతూ సాధించుకున్న హక్కులను కాపాడుకుందాం, వాటి అమలుకై పోరాటం చేద్దాం,మార్చి 23న సెంట్రల్ లేబర్ కమిషనర్ ఆఫీస్ ముట్టడిని జయప్రదం చేద్దామని పిలుపునిచ్చారు.

2026 ఏప్రిల్ ఒకటి నుండి అమల్లోకి వస్తున్న నాలుగు లేబర్ కోడ్స్ కార్మిక వర్గానికి ఊరి తాళ్లు కానున్నాయి, కనుక దేశ కార్మిక వర్గానికి మరణ శాసనాలైన నాలుగు లేబర్ కోర్సును వెంటనే రద్దు చేయాలని కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని పి ఓ డబ్ల్యు రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ద్వారా ఒక తీర్మానాన్ని ఆమోదించి కేంద్ర కార్మిక మంత్రుత్వ శాఖకు పంపాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి పి ఓ డబ్ల్యు రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేశారు.

మార్చి 23న రాష్ట్ర రాజధానిలోని సెంట్రల్ లేబర్ కమిషనర్ కార్యాలయం వద్ద జరిగే మహాధర్నలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా పి ఓ డబ్ల్యు మహిళా సంఘం కోరారు.

ఈ కార్యక్రమంలో రాజేశ్వరి సంపంగి సులోచన లావణ్య రాధిక లక్ష్మి పద్మ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# చావుదార్ చెరువు పోరాటం చారిత్రాత్మకం



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మార్చ్ 20 : చావుదార్ చెరువులోని తాగునీటి కోసం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన పోరాటం ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన చారిత్రాత్మక దినం అని సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ గాదెపాక రవీందర్ అభివర్ణించారు. మహారాష్ట్ర మహద్ పట్టణంలో చౌదర్ చెరువులోని నీటిని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 1927 మార్చి 20న దళితులకు త్రాగే అవకాశం కల్పించాడన్నారు. ఈ చారిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకొని హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో జన జాగృతి కళా సమితి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశంలో అంతులేని అంటరానితనం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాచీన కాలం నుండి ఇప్పటిదాకా దళితులను బడికి, గుడికి దూరంగా ఉంచి, వివక్ష చూపుతున్నారని అన్నారు. ప్రకృతి ప్రసాదించిన త్రాగునీటిని కూడా దళితులకు దక్కకుండా చేశారని,చౌదార్ చెరువు నీళ్ల కోసం అంబేద్కర్ చేసిన పోరాటం ఆత్మగౌరవ నినాదం అని పేర్కొన్నారు. ఆ స్ఫూర్తితో దళిత, బహుజనులందరూ ఏకమై రాజ్యపాలన దిశగా ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జన జాగృతి కళాసమితి అధ్యక్షుడు ముక్కెర సంపత్ కుమార్, దళిత బహుజన ప్రజాసంఘాల నాయకులు కొయ్యడ కొమురయ్య, మాల మహనాడు నాయకులు వెన్న రాజు, అరే కిషోర్,బోయిని రాజమల్లయ్య, బుర్ర శ్రీనివాస్, భాస్కర్ నాయక్, బెజ్జంకి విశ్వనాథం, పొన్నాల వినోద్ కుమార్, కోతి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదర సోదరీమణులకు రంజాన్ తోఫా పండుగ కానుక

కోడేరు మార్చి 20 (విజన్ ఆఃధ్ర) తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం అందిస్తున్న రంజాన్ తోఫా పండుగ కానుక కోడేరు గ్రామంలోని ముస్లిం సోదర సోదరీమణులకు అందజేశారు

రంజాన్ తోఫా ను అందజేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి కి రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు కి, కోడేరు మండల మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్ రావు కి ముస్లిం సోదరులు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దూ రెడ్డి సురేందర్ రెడ్డి, పోదేండ్ల సురేష్, చామంతి రాజు, ఆదిరాజు, సోప్పరి పెద్ద బాలపీర్, సోప్పరి తిరుపతయ్య,ముస్లిం సోదరులు ఎండి ఉమర్, ఎండి నిరంజన్, ఎండి ఖమర్, ఐదో వాడు సభ్యుడు ఆది కొమ్ము చిన్న రాములు, ఆది చిన్న రాములు, వంశీధర్ రావు, అంబేద్కర్ వాది ఆది సోమనాథ్, వల్లెపు రమేష్, వడ్డే రామ లక్ష్మణ్, పోదేండ్లమల్లేష్, వడ్డే రాజు, వట్టెల బాలస్వామి, నల్ల కంటి భాస్కర్ , బండారి విష్ణు, ఆనెమోని నాగేంద్రం, ఆనెమోని శివ, వట్టెల బాలపీర్ తదితరులు పాల్గొన్నారు.



**తొర్రూరు లో ఘనంగా ఉగాది పండుగ సంబరాలు ఆలయాల్లో అర్చనలు**

# ప్రత్యేయక పూజలు

**ఆలయాల్లో పంచాంగ శ్రవణం. నిర్వహించిన వేద పండితులు**

తొర్రూరు మార్చ్ 20(విజన్ ఆంధ్ర) : తొర్రూర్ మండలంలోని ప్రజలు ఉగాది పండుగ తెలుగు సంవత్సరాది ఫరాభవనామ సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు . భక్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు అర్చనలు చేయించుకున్నారు. దేవాలయాలలో పూజారులు పంచాంగ శ్రవణం భక్తులకు చదివి వినిపించినారు. తొర్రూర్ శివాలయంలో మున్సిపల్ చైర్మన్ తూనం.శ్రవణ్ కుమార్ కౌన్సిలర్లు నాయకులు కర్నె. నాగరాజు, ముద్దసాని సురేష్ , చకిలేల.మణిరాజ్ మరియు నాయకులు పాల్గొని వేద పండితులు పంచాంగ శ్రవణం చదివి వారి కి వినిపించారు. తొర్రూర్ లోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తుల నడుమ వేద పండితులు యాదగిరి చార్యులు ఆరుట్ల శ్రీకాంత్ ఆచార్యులు పంచాంగ శ్రవణం భక్తులకు చదివి వివరించారు. తరువాత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కవి సమ్మేళనం జరిపినారు. ఇట్టి సమ్మేళనంలో జిల్లా కవులు లక్ష్మీ నరసింహారావు కోఆర్డినేటర్ఇమ్మడి.రాంబాబు .డోనికేన. కుమారస్వామి కొనుగంటి కృపాకర్ రాజు కస్తూరి పూలేందర్ గట్టు నవీన్ కుమార్ నాల్లం శ్రీనివాస్. మరియు గాయకులు గుమ్మడవల్లి మధు దారం నాగ శివప్రసాద్ ల ను ఫౌండర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి శాలువాలతో కవులను గాయకులను సన్మానించి నారు. అనంతరం భక్తులకు తమ్మి రమేష్ కరుణశ్రీల పెళ్లిరోజు సందర్భంగా భక్తులకు ప్రసాదం వితరణ చేసినారు. వేద పండితులు తమ్మి రమేష్ కరుణశ్రీ దంపతులను పెళ్లిరోజు సందర్భంగాఆశీర్వదించినారు

## జర్నలిస్టుల ఐక్యతకు కట్టుబడి పనిచేస్తా

**- ఇరుగు సైదులు**

**- టీడబ్ల్యూజేఎఫ్ తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షుడిగా ఏకగ్రీవ ఎన్నిక**



తుంగతుర్తి, మార్చి 20 ( విజన్ ఆంధ్ర) : తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) తుంగతుర్తి నియోజకవర్గ సమావేశం తుంగతుర్తి పట్టణంలోని రిటైర్డ్ టీచర్స్ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జానయ్య, జిల్లా ఉపాధ్యక్షులు వంగాల వెంకన్న, ప్రభాకర్ ఆధ్వర్యం వహించారు. ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షుడిగా ఇరుగు సైదులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన ఎన్నికను జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.అనంతరం ఇరుగు సైదులు మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన జర్నలిస్టులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల ఐక్యత, సంఘ బలోపేతం, హక్కుల పరిరక్షణ కోసం తన వంతు కృషిని పూర్తిస్థాయిలో అందిస్తానని అన్నారు. యూనియన్ మరింత బలోపేతం కావడానికి అందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు గుండగాని రాము, ఉపాధ్యక్షులు రామకృష్ణ, సీనియర్ జర్నలిస్టులు తడకమల్ల సురేష్, యాకన్న, షేక్ జానీ, ఎనగందుల అశోక్ తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు. సమావేశం ఉత్సాహభరితంగా సాగింది.

## రెడి మిక్స్ పరిశ్రమపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థుల ఫిర్యాదు..



లికుకునూరుపల్లి, మార్చి 20,విజన్ ఆంధ్ర : కుకునూరుపల్లి మండల కేంద్రంలోని రెడి మిక్స్ పరిశ్రమ ద్వారా వెలువడుతున్న దుమ్ము, దూళి వలన పంట పొలాలకు నష్టం వాటిల్లుతుందని గ్రామస్తులు శుక్రవారం పంచాయతీ కార్యదర్శి స్వప్న కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, రైతులు మాట్లాడుతు రెడి మిక్స్ పరిశ్రమ వల్ల వచ్చే దుమ్ము వరి, ఇతర పొలాలపై పేరుకపోవడంతో తీవ్ర నష్టం వాటిల్లుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు పంట పొలాలను పరిశీలించి, నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కాలుష్య నియంత్రణ చర్యలు చేపట్టవలసిందిగా గ్రామస్థులు కోరారు. ఈ కార్యక్రమంలో బక్కని యాదగిరి, కల్కి ముత్యం, శంకరయ్య, కనకయ్య, స్వామి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కామ్రేడ్ దుగ్గి విశ్వనాథం జయంతి

చారకొండ,మార్చి 20(విజన్ ఆంధ్ర )సిపిఐ నాయకులు,మాజీ సర్పంచి స్వర్గీయ కామ్రేడ్ దుగ్గి విశ్వనాథం జయంతి వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్మారక స్థూపానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.కార్యక్రమంలో దుగ్గి అనిల్,సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు చిలువేరు శ్రీనివాసులు,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బలరాం గౌడ్ సీపీఐ మండల అధ్యక్షుడు యాచారం అశోక్ గౌడ్,నాయకులు కందికంటి శ్రీను,సత్యం,జెల్ల బాలయ్య,కలగోని నారయ్య, గోరేటి శివ,భూతప్పార్ శంకరయ్య, గుండె ముత్యాలు,బ్రహ్మం,పగడాల లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి వాసవి దేవాలయంలో పారాయణం

**మహిళలకు లక్కీ డిప్ ద్వారా చీరల బహుమతి**

**ప్రతి శుక్రవారం ప్రత్యేక కార్యక్రమంగా కొనసాగింపు**



కల్వకుర్తి (విజన్ ఆంధ్ర), 20 మార్చి 2026 : కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శుక్రవారం సందర్భంగా భక్తి శ్రద్ధలతో పారాయణ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పారాయణం అనంతరం నిర్వహించిన లక్కీ డిప్ కార్యక్రమంలో కల్వకుర్తి అవోప ట్రెజరర్ కల్వ ఆంజనేయులు చేతుల మీదుగా లక్కీ డిప్ లో గెలుపొందిన మారం సునీతకు అమ్మవారి చీరను బహుమతిగా అందజేశారు.

ఈ కార్యక్రమం భక్తులలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో దేవాలయ పూజారి లక్ష్మీనారాయణ, కల్వకుర్తి మహిళా సంఘం అధ్యక్షురాలు గోవింద్ మౌనిక, వాసవి పారాయణం బృందం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రతి శుక్రవారం పారాయణానికి హాజరయ్యే మహిళలకు లక్కీ డిప్ ద్వారా ఒకరికి అమ్మవారి చీరను బహుమతిగా అందజేస్తున్నామని దేవాలయ ట్రస్ట్ చైర్మన్ జూలూరి రమేష్ బాబు తెలిపారు.

# గాజులరామారం సర్కిల్‌పై జోనల్ కమిషనర్ దృష్టి

**-పారిశుధ్యంపై కఠిన హెచ్చరికలు జారీ చేసిన కమిషనర్**



కుత్బుల్లాపూర్, మార్చి 20 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ జోన్ జోనల్ కమిషనర్ పర్మార్ పింకేష్ కుమార్ లలిత్ కుమార్, ఐఏఎస్ శుక్రవారం గాజులరామారం సర్కిల్ పరిధిలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను సమీక్షిస్తూ, ప్రాంతంలోని పారిశుధ్య పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. ప్రాంతాన్ని పూర్తిగా చెత్తరహితంగా, శుభ్రంగా ఉంచేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా క్రమం తప్పకుండా పర్యవేక్షణ కొనసాగించాలని శానిటేషన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఎస్‌ఈ), డిప్యూటీ కమిషనర్‌కు స్పష్టం చేశారు. అనంతరం గాజులరామారం సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించిన కమిషనర్ , కార్యాలయంలో అందుబాటులో ఉన్న సౌకర్యాలను సమీక్షించి, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేలా అవసరమైన మార్పులు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారంలో వేగం పెంచాలని, ఫిర్యాదులపై తక్షణ స్పందన ఉండాలని సూచించారు. ఈ తనిఖీలో ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, యూబీడీ విభాగాలతో పాటు ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ శ్రీపాద రామేశ్వర్, సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీకాంత్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఎస్‌ఈ) నిఖిల్ రెడ్డి, ఏసీపీ సుమిత్ర, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మహాదేవ్ అనురాగ్, యూబీడీ మేనేజర్ విజయ రాణి తదితరులు హాజరయ్యారు. పారిశుధ్య పరిరక్షణలో ఎలాంటి లోపాలు సహించబోమని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కమిషనర్ స్పష్టం చేశారు.

# పారిశుద్ధ్యంపై ఫుల్ ఫోకస్...

**- దుండిగల్‌లో కమిషనర్ ఆకస్మిక తనిఖీ**

**- నిర్మాణ వ్యర్థాలు, చెత్త కాల్చడంపై కఠిన ఆంక్షలు**




దుండిగల్, మార్చి 20 (విజన్ ఆంధ్ర): పట్టణ పరిశుభ్రత, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ అమలవుతున్న 99 రోజుల ప్రణాళికలో భాగంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీజన, ఐఏఎస్, శుక్రవారం దుండిగల్ సర్కిల్-59 పరిధిలోని బహదూర్‌పల్లి వార్డును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనుల తీరును స్వయంగా పరిశీలించి, లోపాలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పర్యటనలో భాగంగా కమిషనర్ స్థానిక ప్రజలు, వ్యాపారులు, పారిశుద్ధ్య కార్మికులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రతి దుకాణం ముందు తప్పనిసరిగా చెత్త బుట్టలు ఏర్పాటు చేసుకోవాలని వ్యాపారులకు ఆదేశించారు. ప్రజలు చెత్తను రోడ్లపై వేయకుండా ఇంటి వద్దకు వచ్చే స్వచ్ఛ ఆటోలకే అందించాలని సూచించారు. చెత్తను ఎట్టి పరిస్థితుల్లోనూ కాల్చరాదని స్పష్టం చేసిన కమిషనర్, వ్యర్థాలను సమయానికి తరలించేలా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్మాణ, కూల్చివేత వ్యర్థాలను రోడ్లపై వేయకుండా ప్రత్యేక కేంద్రాలకు తరలించేలా పర్యవేక్షణ బలోపేతం చేయాలని సూచించారు. అదేవిధంగా ఫుట్‌పాత్ ఆక్రమణలపై కఠినంగా వ్యవహరించాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రస్తుతం అమలవుతున్న 99 రోజుల ప్రణాళిక, పట్టణ ప్రగతి కార్యక్రమాల పురోగతిని సమీక్షించిన ఆమె, ఇంటింటికి చెత్త సేకరణ విధానాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై ఎలాంటి ఉపేక్ష లేకుండా చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ సర్కిల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర్ నాయక్, అసిస్టెంట్ నగర ప్రణాళిక అధికారి శ్రీనివాస్‌తో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.--- పరిశుభ్రతలో రాజీ లేదు... నిబంధనలు తప్పనిసరి!

# అర్హులైన రైతులు రైతు భరోసా కి దరఖాస్తు చేసుకోవాలి




నేలకొండపల్లి, మార్చి 20 (విజన్ ఆంధ్ర) : అర్హులైన మండల రైతులు రైతు భరోసా కి దరఖాస్తు చేసుకోవాల్సిందిగా మండల వ్యవసాయ అధికారి ఎం. రాధ కోరారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమెమాట్లాడుతూ.. మండలంలో ఫిబ్రవరి 28వ తేదీ నాటికి కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు వచ్చిన 585 రైతు భరోసా కి దరఖాస్తు చేసుకోవాల్సిందిగా తెలిపినారు. గతంలో రైతు భరోసా నిధులు పొందిన వారు మళ్లీ దరఖాస్తు చేయవలసిన అవసరం లేదు. కొత్తగా పట్టా పాస్ బుక్ పొందిన రైతులు పాస్ బుక్ జిరాక్స్ లేదా డిజిటల్ సైన్ ఆన్లైన్ కాపీ, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ మరియు దరఖాస్తు ఫారం కి జత చేసి సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి దరఖాస్తు అందజేయాలని కోరారు. దరఖాస్తు చేయడానికి ఈనెల 25న చివరి తేదీ అని తెలిపారు. కావున రైతు సోదర సోదరీమణులు కొత్తగా పట్టా పాస్ బుక్ వచ్చినవారు అందరూ దరఖాస్తు అందజేయాలని తెలిపారు.చేసుకోవాల్సిందిగా మండల వ్యవసాయ అధికారి ఎం. రాధ గారు కోరినారు. మన మండలంలో ఫిబ్రవరి 28వ తేదీ నాటికి కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు వచ్చిన 585 రైతు భరోసా కి దరఖాస్తు చేసుకోవాల్సిందిగా తెలిపినారు. గతంలో రైతు భరోసా నిధులు పొందిన వారు మళ్లీ దరఖాస్తు చేయవలసిన అవసరం లేదు. కొత్తగా పట్టా పాస్ బుక్ పొందిన రైతులు పాస్ బుక్ జిరాక్స్ లేదా డిజిటల్ సైన్ ఆన్లైన్ కాపీ, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ మరియు దరఖాస్తు ఫారం కి జత చేసి సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి దరఖాస్తు అందజేయాలని కోరారు. దరఖాస్తు చేయడానికి ఈనెల 25న చివరి తేదీ అని తెలిపారు. కావున రైతు సోదర సోదరీమణులు కొత్తగా పట్టా పాస్ బుక్ వచ్చినవారు అందరూ దరఖాస్తు అందజేయాలని తెలిపారు.

# రైతులు పాడి పరిశ్రమ తో అభివృద్ధి సాధించాలి



నేలకొండపల్లి, మార్చి 20 (విజన్ ఆంధ్ర) : రైతులు పాడి పరిశ్రమతో అభివృద్ధి సాధించాలని పశుసంవర్ధక శాఖ ఖమ్మం డివిజనల్ అసిస్టెంట్ డైరెక్టర్ రమణి సూచించారు. మండలంలోని తిరుమలాపురం పంచాయతీ లో గురువారం గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమం ను సర్పంచ్ ప్రవీణ్ ప్రారంభించారు .ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి రైతు పశువులకు టీకాలు వేయించాలని సూచించారు పశువుల ఆరోగ్యంగా ఉన్నప్పుడే రైతులు ఆర్థిక అభివృద్ధి సాధిస్తారని సూచించారు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు రైతులు పాడి పరిశ్రమ తో అభివృద్ధి సాధిస్తారని సూచించారు. పశుసంపదన కాపాడేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఏడి శ్రీనివాసరావు, చెరువు మాదారం వైద్యాధికారి డాక్టర్ సాహిత్య, సర్పంచ్ కమదన ప్రవీణ్ ,గోపాల మిత్రులు ఎడవల్లి నరసింహారావు, బోయపాటి నారాయణ, నాగేశ్వరరావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# పాదచారులకు ఉపశమనం



**- బహదూర్‌పల్లిలో 80 ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు**

**కమిషనర్ శ్రీజన ఐఏఎస్ ఆదేశాలతో దుండిగల్ సర్కిల్ అధికారుల ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్**

కుత్బుల్లాపూర్, మార్చి 20 (విజన్ ఆంధ్ర): నగరంలో పాదచారులకు సౌకర్యం కల్పించేందుకు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. కమిషనర్ శ్రీజన, ఐఏఎస్ ఆదేశాల మేరకు బహదూర్‌పల్లి చౌరస్తా నుండి బహదూర్‌పల్లి వార్డ్ కార్యాలయం వరకు రహదారి ఇరువైపులా ఉన్న ఫుట్‌పాత్ ఆక్రమణలపై ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో భాగంగా చిన్న చిన్న డబ్బాలు, టీ స్టాల్స్, అనధికార సైన్‌బోర్డులు తదితరంగా ఏర్పాటు చేసిన సుమారు 80 ఆక్రమణలను తొలగించారు. ఫుట్‌పాత్‌లపై జరిగిన ఈ ఆక్రమణల వల్ల పాదచారులు రోడ్లపై నడవాల్సి వస్తోందని, ఇది ప్రమాదాలకు దారితీస్తుందని అధికారులు పేర్కొన్నారు. దుండిగల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర్ నాయక్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీనివాస్, సంబంధిత విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ఫుట్‌పాత్‌లు పాదచారుల కోసం మాత్రమేనని, మళ్లీ ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నగరంలో ట్రాఫిక్ రద్దీ తగ్గించడంతో పాటు ప్రజల భద్రత దృష్ట్యా ఇలాంటి ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్‌లు కొనసాగుతాయని తెలిపారు.

# సీఎం సహాయనిధి చెక్కు అందజేత

నేలకొండపల్లి, మార్చి 20 (విజన్ ఆంధ్ర) : గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యానికి గురై చికిత్స పొందిన ,నేలకొండపల్లి మండలం తిరుమలాపురం గ్రామానికి చెందిన భూక్య భిక్షాలు కు తిరుమలాపురం గ్రామ సర్పంచ్ కమదన ప్రవీణ్ సీఎం సహాయనిధి చెక్కును అందించారు..గురువారం గ్రామం లోని బాధితుల ఇళ్లకు వెళ్లి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రస్తుత పరిస్థితులు తెలంగాణ ప్రభుత్వం సీఎం సహాయనిధి పరిహారం మరింత పెంచాలని కోరారు బాధితులు దరఖాస్తు చేసుకున్నంత ఇవ్వడం లేదని దాని వలన బాధితులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు కావున ప్రభుత్వం స్పందించి ముఖ్యమంత్రి సహాయనిధి నీ పెంచాల్సిన అవసరం ఉందని కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియన్ లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ

మిర్యాలగూడ, మార్చి 20 ((విజన్ ఆంధ్ర) : తెలుగు ఉగాది పురస్కరించుకొని ఆల్ ఇండియ న్ లాయర్స్ యూనియన్(ఐలు) న్యాయవాదుల యొక్క కోర్టు పని దినాల క్యాలెండర్ ను బార్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, యూనియన్ ప్రెసిడెంట్, కార్యదర్శులు పూసపాటి పరమేష్ ఇబ్రహీం లతో కలిసిఆవిష్కరించారు.ఇట్టి కార్యక్రమం లో న్యాయవాదులు సాయి కుమార్, కుమార్ రెడ్డి, రవి నాయక్, ఉమా శంకర్, వెంకట్ రెడ్డి, పద్మయ్య, కంది శీను తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా కొనసాగిన లింగామయ్య జాతార



బాల్కొండ విజన్ ఆంధ్ర (ఆర్.సి ) మార్చ్ 20 :- నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండల కేంద్రంలోనిని స్వయంభు లింగమయ్య జాతర ఉగాది రోజున ఘనంగా నిర్వహించారు.

వృక్ష శివమయం వాతి వాయుమేవ నిరంతరం !

యత ఉత్వాస నిశ్వాసౌ భజత : శివమేవ మే !! ఇక పోతే 60 సంవత్సరాల క్రితం (23-01 -1965) న పూర్వ అల్లకొండ ఏ బాల్కొండకు 2 కిలోమీటర్ దూరంలో ఉన్న వ్యవసాయ క్షేత్రంలో రామేయ్య అనే రైతు నాగలి పట్టి భూమిలో పోలం దున్నే సమయంలో కాడి ఎద్దులు ఆకస్మాతుగా ఆగి పోవడంతో రామేయ్య కాడే ఎద్దుల్ని ముందుకు పోవాలని ముళ్ళ కర్రతో దండిస్తూ ఉండగా " అంభా " అంటూ రెండు ఎద్దులు కూర్చుండిపోయాయట దీంతో రామేయ్య రైతు అరక దిగి నాగలిని పరిశీలించగా " లింగాకారంలో " ఉన్న లింగాన్ని నాగలి పట్టుకొని ఉందని గ్రహించి దాని తొలగించాలని విశ్వ ప్రయత్నం చేయగా ఆ రోజు మిట్ట మధ్యాహ్నం కావడంతో రామేయ్య అలసిపోయి పక్కనే ఉన్న రావి, మర్రి, చేప చెట్టు కింద రామేయ్య సేద తీర్చుకొని నిద్రలోకి పోయాడట ఆ సమయంలో శివుడు రామేయ్య స్వప్నంలో వచ్చి నేను ఈ క్షేత్రంలో వెలుస్తూ ఉన్నానని నా లింగాన్ని గణేష్,రెండు సర్పలు ఉన్న విగ్రహం తో పాటు ఆంజనేయ విగ్రహాలను రాబోయే ఉగాది రోజు వేదమంత్రాలు మధ్య పున: ప్రతిష్ఠించాలని రామేయ్యకు శివుడు ఆదేశించ దంతో ఇదే విషయాన్ని రామేయ్య గ్రామం లోని పెద్దలకు, మరియు వేద పండితులకు వివరించగా 1965 ఉగాది రోజున భక్తజన సభ్యులతో కలిసి ఉగాది పర్వదినాన " శావ "తో ఊరేగింపుగా తీసుకువచ్చి స్వయంబు లింగాన్ని, గణేష్, నాగసర్ప, ఆంజనేయ విగ్రహ ప్రతి స్థాపన చేసున్నట్లు పూర్వ పెద్దల ద్వారా తెలిసిందని ప్రస్తుత ఆలయ పూజారి శ్రీ శ్రీ శ్రీ గణేష్ జోషి తేలి యజేశారు. ఇదే ఆన వాయితి ని శ్రీశ్రీశ్రీ కీర్తిశేషులు శ్రీశ్రీశ్రీ మారుతి జ్యోతి ఆదేశాలతో ప్రతి సంవత్సరశే ఉగాది రోజున పూర్వ బాల్కొండ అశేషా భక్తుల భజనలతో " శావ "ను ఊరేగింపు గా లింగమయ్య ఆలయానికి తీసుకువచ్చి ఇక్కడే ఐదు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహిస్తు న్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు గుట్టపక్క గంగకిషన్ తెలియ జేశారు.ఈ ఆలయము లో స్వయంభు లింగమయ్య గా వెలిసిన లింగమయ్య భక్తులకు కొంగు బంగారం గా ఉందని, ఇక్కడికి వచ్చే భక్తులు నమ్ముతా రని,ప్రతి ఏడాది ఉగాది మరియు మహాశివరాత్రి లో ఐదు రోజుల పాటు ఉత్సవాలు జరుగుతా యని ఈ ఉత్సవాలలో ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ ఇతర రాష్ట్రాల నుండి భక్తులు వస్తుంటారని ఆయన తెలియజేశారు. స్వయంబు లింగామయ్య ఆలయ చరిత్రను బాల్కొండకు చెందిన శ్రీ సోమ క్షత్రియ "నఖాష్" కులానికి చెందిన బ్రహ్మ రౌతు నర్సింగ్ రావు 2024 లో రచించిన " అల్లకొండ ఊరు ఉద్భవం - ఐదు ఆల యాలకు ప్రసిద్ధి " పుస్తకంలో పేజీ నేం 224, 225 పేజీలో స్వయంబు లింగ మయ్య ఆలయ చరిత్ర గురించి వివరించడశీ విశేషమని ఆయన వివరించారు.

స్వయంభూ శ్రీ లింగమయ్య ఆలయంలో 2015 నుండి 2025 వరకు ప్రతి సంవత్సరం ఉగాది నుండి ఐదు రోజుల పాటు ఆలయానికి వచ్చే భక్తులకు బాల్కొండ గ్రామ అభివృద్ధి కమిటీ ద్వారా అన్నదానాన్ని 3000 మందికి అన్నదానం చేస్తున్నట్లు అధ్యక్షులు జి గంగాకిషన్ తెలిపారు.

# మా పోరాట ఫలితంగానే బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం పునఃస్థాపన

## ఇది మా జాతి గౌరవ విజయమే : చింతకుంట్ల వెంకన్న

తుంగతుర్తి మార్చి 20( విజన్ ఆంధ్ర) సమాజంలో చోటుచేసుకుంటున్న అక్రమాలు, అన్యాయాలను గమనించి ఎలాంటి పిలుపు లేకుండానే గ్రామంలోని మాదిగ జాతికి చెందిన యువకులు, తన రక్తసంబంధీకులు, విద్యావంతులు, కొంతమంది బీసీ మిత్రులు, అగ్రవర్ణ స్నేహితులు తనను సంప్రదించి పోరాటానికి ముందుండాలని కోరినట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "మీరు రావాలి, మీరు నిలబడాలి, మీ వెంట మేముంటాం" అని గ్రామ యువకులు, మిత్రులు చెప్పిన మాటలు తనను బాధ్యతతో ముందుకు నడిపించాయని పేర్కొన్నారు. జాతికి సేవ చేసిన మహనీయుల స్ఫూర్తితో, వారు చూపిన మార్గంలోనే తాను పోరాటం ప్రారంభించినట్లు చెప్పారు. తన జీవితకాలం మహనీయుల ఆశయాల కోసం, జాతి గౌరవం కోసం కట్టుబడి పనిచేసిన తాను, అమాయకుల అవగాహనలేమి వల్ల జాతికి, మహనీయులకు అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకోలేదని వెంకన్న అన్నారు. "ఇది కూడా నా బాధ్యతే" అన్న భావనతో ప్రజలకు హామీ ఇచ్చి పోరాటంలోకి దిగినట్లు వివరించారు. ఈ ఉద్యమంలో తనతోపాటు విద్యావంతులు, జాతి సోదరులు, ముఖ్యంగా తనను బాగా తెలిసిన తమ్ముళ్లు అండగా నిలిచారని, పలువురు రాజకీయ నాయకులు కూడా మద్దతు అందించారని తెలిపారు. ఎక్కడైతే బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని తొలగించారో, అదే ప్రాంతంలో తన పోరాట ఫలితంగా ఇప్పుడు బాబు జగ్జీవన్ రామ్ పూర్తి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారని గర్వంగా ప్రకటించారు. ఇది పూర్తిగా మా జాతి విజయం అని వెంకన్న స్పష్టం చేశారు. ఈ విజయానికి సహకరించిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు, అలాగే పోలీస్ వ్యవస్థకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మహనీయులకు జరుగుతున్న అన్యాయం గురించి చేసిన ఈ పోరాటం మొత్తం శాంతియుతంగా, జ్ఞానపూర్వకంగా, ఎలాంటి అల్లర్లకు తావివ్వకుండా పరిష్కార మార్గంలో నడిపించామని పేర్కొన్నారు. అలాగే ఈ విషయంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు స్పష్టమైన తీర్పు ఇవ్వడం అభినందనీయమని అన్నారు. మహనీయుల గౌరవ రక్షణలో తోడ్పడిన ప్రతి ఒక్కరికీ, జాతి సోదరులకు, రక్షణ వ్యవస్థకు, మీడియాకు మరోసారి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# విద్యార్థుల తో కలసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

బాన్సువాడ మార్చి 20 (విజన్ ఆంధ్ర). విద్యార్థులతో శుక్రవారం కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జుక్కల్ మండలం లో పర్యటించి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ను పరిశీలించారు. ఈ సందర్భం గా ముందు గా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకం గా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ కార్యక్రమం కింద జుక్కల్ మండలం లో లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇళ్ల పనుల పురోగతి ని సబ్ కలెక్టర్ కిరణ్మయి తో కలిసి పరిశీలించారు. నిర్మాణ నాణ్యత, పనుల వేగం గురించి అధికారుల ను అడిగి తెలుసుకున్నారు. త్వర గా పూర్తి చేసి గృహ ప్రవేశాల కు సిద్ధం చేయాలని అధికారుల ను ఆదేశించారు. తనంతరం ఆక్సిజన్ పార్క్‌ను సందర్శించి అక్కడి అభివృద్ధి పనులను పరిశీలించారు. పార్క్ లో వృక్షాల సంరక్షణ, ప్రజలకు అందుబాటు లో ఉన్న సౌకర్యాల పై వివరాలు తెలుసుకున్నారు. ఆ పై కేజీబీవీ విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన పథకం కింద విద్యార్థుల కు మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా లేదా అన్నది పరిశీలించారు. ఈ రోజు మెనూలో క్యారెట్ కర్రీ, సాంబారు, టమాట చారు, కోడి గుడ్లు, పెరుగు, నెయ్యి అందిస్తున్నట్లు గమనించారు. ఆహార నాణ్యత పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భం గా విద్యార్థుల తో కలిసి భోజనం చేసి, వారి తో ముచ్చటిస్తూ వారి విద్య, వసతి, ఆహారం తదితర అంశాల పై వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో పీడీ హౌసింగ్ విజయ పాల్ రెడ్డి, డి ఈ ఓ రాజు, డిపిఒ మురళి, తహసిల్దార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన మైనారిటీలకు అందని ఈద్ కా తోఫా

## పెత్తనం చెలాయించిన అధికారులు పార్టీ ప్రెసిడెంట్లు

అందోల్ మార్చి 20 (విజన్ ఆంధ్ర ప్రతినిధి )మెదక్ జిల్లా అల్లాదుర్గం లోని మహిళ సమైక్య భవనంలో శుక్రవారం వట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మి శేషారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన మైనార్టీలకు రంజాన్ "ఈద్ కా తోఫా" పేరుకే గానీ అర్హులైన వారికి అందకుండా అనాహారులకు ఎక్కువ మోతాజులో అందించడంలో వీరికి వేరే సాటి గత ప్రభుత్వం హయాంలో ప్రతి పేదవాడికి ధనికుడు అని భేదం లేకుండా ఇవ్వడం జరిగింది. కానీ ప్రస్తుతం కాంగ్రెస్ హయాంలో అధికారుల కంటే పార్టీ అధ్యక్షులకు వారి నచ్చినట్లుగా రంజాన్ తోఫలో పంపిణీ చేయడం జరిగింది.ఏదో వారి ఇంటి నుంచి ఇచ్చినట్టు పెత్తనం చెల్లించడం ఎంతవరకు సమంజసం అని మహిళలు హితు పలికారు. తమకు ఓటు అడిగే సమయంలో మీరు పేద ధనికులు అని భేదం లేకుండా ఓటు అడిగారు కానీ నేడు రంజాన్ఈద్ కా తోఫా అనేసరికి ధనిక పేద తేడా తెచ్చిన దాఖలాలు నిలువెత్తు నిదర్శంగా సభలో నిలిచాయి. ఇదేనా అని మహిళలు ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ పండుగ సందర్భంగా "ఈద్ కా తోఫా"ఇవ్వడం జరిగింది. ఆరోగ్యశాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహా ఆదేశానుసారం వట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మి శేషారెడ్డి ఇలా పంపిణీ జరిగాయి. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల శేషారెడ్డి తహసిల్దార్ మల్లయ్య , సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుభాష్ రావు , భాస్కర్ ,ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బలరాం , ప్రధాన కార్యదర్శి బాలకిషన్ , ఉప అధ్యక్షుడు సాయిబాబా , బిసి సెల్ మండల అధ్యక్షుడు నర్సింలు, యువజన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ మహేష్,షోషల్ మీడియా జైపాల్,సర్పంచులు శశి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి , హరి , శంకర్ నాయక్ , వీరన్న , మన్ననాయక్ , గోపాల్ రెడ్డి , ఉప సర్పంచ్ పండు , కృష్ణ , సీనియర్ నాయకులు విట్టల్ , బుమరెడ్డి , బేతయ్య , సాయిలు , శ్రీనివాస్ , శ్రీశైలం , విట్టల్ రెడ్డి , బాల్ రాజ్ ,పాపయ్య , రోషన్ , శ్రీనివాస్ , శ్రీను , వార్డు మెంబర్లు , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# 27 లక్షలతో హిప్నెల్లి పాఠశాల అభివృద్ధి పనులు ప్రారంభం

?తానూర్,మార్చి 20(విజన్ ఆంధ్ర): మండలంలోని హిప్నెల్లి గ్రామంలో విద్యా సౌకర్యాల మెరుగుదలే ధ్యేయంగా పాఠశాల అభివృద్ధి పనులకు సర్పంచ్ గంగ సాగర – శివరాం శ్రీకారం చుట్టారు, సుమారు 27 లక్షల రూపాయల అంచనా వ్యయంతో పాఠశాల భవన మరమ్మతులు, అదనపు వసతుల కల్పన కోసం ఈ నిధులను వెచ్చించనున్నట్లు సర్పంచ్ తెలిపారు, శుక్రవారం అభివృద్ధి పనులు ప్రారంభించిన సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, విద్యార్థులకు మెరుగైన వాతావరణంలో విద్యను అందించడమే తమ లక్ష్యమని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగాధర్, రామ్ పాటిల్, ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్, సుభాష్, వార్డ్ మెంబర్ సాయినాథ్, తదితరులు పాల్గొన్నారు.



# చేగూర్ ప్రజల నీటి కష్టాలకు చెక్..

## - ఎమ్మెల్యే సహకారంతో,సర్పంచ్ ఆధ్వర్యంలో మూడు వార్డుల్లో శాశ్వత బోరుబావుల ప్రారంభం.

నందిగామ:మార్చ్ 20 (విజన్ ఆంధ్ర న్యూస్): మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో ఏళ్ల తరబడి వేధిస్తున్న మంచినీటి సమస్యకు ఎట్టకేలకు శాశ్వత పరిష్కారం లభించింది. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక చొరవతో,గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం పట్టుదలతో గ్రామంలోని 4,5, 8వ వార్డుల ప్రజల తాగునీటి కష్టాలు తీరాయి. శుక్రవారం స్థానిక సర్పంచ్, వార్డు సభ్యులు కలిసి ఈ నూతన బోరుబావులను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు,వార్డుల్లో నెలకొన్న తీవ్ర నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని ఈ మూడు బోర్లను ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బోరు మోటార్లను సమకూర్చరన్నారు. వార్డు సభ్యుల,గ్రామప్రజల యుద్ధప్రతిపాదికనతో సర్పంచ్ స్వంత నిధులతో బోరువెల్స్ వేయించి మంచినీటి సరఫరాను పునరుద్ధరించారు.

ఈ సందర్భంగా కాలనీ మహిళలు మరియు యువకులు మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని మా సమస్యను సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లగానే సానుకూలంగా స్పందించి, ఇచ్చిన మాట ప్రకారం నీటి సమస్యను పరిష్కరించడం చాలా ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆవుల శివశంకర్ వార్డుసభ్యులు సోలిపేట విగ్నేశ్వరి,శ్రీనివాస్ గౌడ్,పబ్బె పూజిత ప్రవీణ్,కావలి భీమయ్య, గునుగుర్తి రాజశేఖర్,ఖలీద్,కంచనపల్లి భాస్కర్,మాన్య సురేష్,రాయప్ రెడ్డి,మండల నాయకులు నందిగామ మండల యువజన అధ్యక్షుడు వెంకట్ చారి,ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు పబ్బె సుధాకర్,యువజన విభాగం ఉపఅధ్యక్షుడు మంగలి మహేష్ మరియు మాజీ వార్డు సభ్యులు పబ్బె శ్రీశైలం, పబ్బె రవి,మరియు గారెల శ్రీను,ఎలికట్టే చంద్రయ్య,మంకాల శ్రీకాంత్,వడ్ల లక్ష్మయ్య, గోస్తి శ్రీకాంత్,భాస్కర్,ప్రవీణ్,రాజు,మల్లయ్య జంగయ్య,కృష్ణ,వేణు,శ్రీను,గోపాల్,రవి,దొర కృష్ణ మరియు కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

## -- వందలాది కుటుంబాలకు ఆర్థిక ఊరటనిచ్చిన ఎమ్మెల్యే వివేకానంద్

## పలు డివిజన్లలో 123 మందికి రూ.45 లక్షల విలువైన సహాయం

## - సంక్షేమం, అభివృద్ధి రెండింటిలోనూ ముందంజ

కుత్బుల్లాపూర్, మార్చి 20 (విజన్ ఆంధ్ర): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అర్హులైన నిరుపేదలకు ఆర్థికంగా తోడ్పడే లక్ష్యంతో ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన సుమారు 123 మంది లబ్ధిదారులకు రూ. 45 లక్షల విలువైన చెక్కులను మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకుల చేతుల మీదుగా అందజేశారు. గాజుల రామారం డివిజన్‌లో 11 మందికి రూ. 3.64 లక్షలు, చింతల్ డివిజన్‌లో 10 మందికి రూ. 3.05 లక్షలు, సూరారం డివిజన్‌లో 13 మందికి రూ. 5.75 లక్షలు, సుభాష్ నగర్ డివిజన్‌లో 22 మందికి రూ. 8.04 లక్షలు, కుత్బుల్లాపూర్ డివిజన్‌లో 15 మందికి రూ. 5.75 లక్షలు, జీడిమెట్ల డివిజన్‌లో 7 మందికి రూ. 1.92 లక్షలు, నిజాంపేట్ సర్కిల్‌లో 4 మందికి రూ. 1.74 లక్షలు, దుండిగల్ సర్కిల్‌లో 4 మందికి రూ. 1.22 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కుత్బుల్లాపూర్‌లో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించే లక్ష్యంతో ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. గత పన్నెండు సంవత్సరాలుగా కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడమే కాకుండా, పేదల సంక్షేమానికి కూడా ప్రాధాన్యతనిచ్చిన నాయకుడిగా ఆయన నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

